జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 202 | హైదరాబాద్, మే 10 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## ఆందోళన కలిగిస్తోన్న కొత్త కేసుల నమోదు

**ఆదివారం 4,976 పాజిటివ్ కేసులు**

**మొత్తం కేసుల సంఖ్య 4,97,361**

**ఒకే రోజు 35 మంది కొవిడ్ రోగులు మరణం**

హైదరాబాద్,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో ఆదివారం 4,976 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 4,97,361కి చేరింది. ఒకే రోజు 35 మంది కొవిడ్ రోగులు మరణించగా.. మొత్తం మరణాల సంఖ్య 2739కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 7,646 మంది కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 4,28,865కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 65,757 యాక్టివ్ కేసులు ఉన్నాయి.ఆదివారం నాడు గుర్తించిన కరోనా కేసుల్లో జిల్లాల్లోనూ అధికంగా కేసులను గుర్తించారు. ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోనే అధికంగా 851 కొత్త కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత కేసుల తాకిడి అత్యధికంగా మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఉంది. చాలా వరకూ జిల్లాల్లో కొత్త కేసుల సంఖ్య వందల్లో నమోదవుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

# భారీగా వైద్య సిబ్బంది నియామకాలు

## విపత్కర పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం

## వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రారంభించాలని ఆదేశం



హైదరాబాద్,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా విపత్కర పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2,3 నెలల కాలానికి తాత్కాలిక ప్రాదిపదికన వైద్య సిబ్బందిని నియమించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కరోనా కట్టడి చర్యలు, ఔషధాలు, వ్యాక్సినేషన్‌పై భేటీలో చర్చించారు.హొహొవైద్య సిబ్బందికి గౌరవప్రదమైన వేతనాలు ఇవ్వాలని అన్నారు. హొభవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో వారికి వెయిటేజీ ఇవ్వాలన్నారు. “ కష్టకాలంలో ప్రజలకు సేవ చేసేందుకు యువ వైద్యులు ముందుకు రావాలని పేర్కొన్నారు. వైద్యారోగ్యశాఖ సిబ్బంది పని ఒత్తిడి తగ్గించాలని ,. దాదాపు 50 వేల మంది ఎంబీబీఎస్ పూర్తి చేసి సిద్ధంగా ఉన్నారు.ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి” అని కేసీఆర్ అన్నారు.వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తక్షణమే సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రారంభించాలని కేసీఆర్ ఆదేశించారు. వాటిల్లో సిబ్బందిని కూడా తక్షణం నియ మించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పడకలు, ఔషధాలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేటు ఆస్పత్రుల్లో రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లు మరింత అందుబాటు లోకి తేవాలని కేసీఆర్ ఆదేశించారు.

కరోనా వ్యాప్తికి కారణమవుతున్న వారిని గుర్తించి టీకాలు వేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, గ్యాస్ డెలివరీ బాయ్స్, వీధి వ్యాపారులు, కార్మికులను గుర్తించి వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. అనంతరం కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌తో సీఎం కేసీఆర్ ఫోన్లో మాట్లాడారు. కరోనా నియంత్రణకు కొన్ని సూచనలు చేశారు. కేసీఆర్ సూచనలపై హర్షవర్ధన్ సానుకూలంగా స్పందించారు. ప్రధానితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**ప్రధానికి ఫోన్ కాల్**

సమీక్ష అనంతరం ప్రధాని మోదీతో సీఎం కేసీఆర్ ఫోన్లో మాట్లాడారు.కేసీఆర్ సూచనలు బాగున్నాయని, కేంద్ర మంత్రి హర్షవర్ధన్ తనకు వివరించారని మోదీ తెలిపారు. వాటిని ఆచరణలో పెడతామన్నారు. మంచి సూచలను చేసినందుకు కేసీఆర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ఆక్సిజన్, రెమ్‌డెసివిర్ ఔషధాల సరఫరాను పెంచాలని సీఎంవిజ్ఞప్తి చేశారు.

# పుట్టా శైలజకు నోటీసులు

## విచారణకు రావాలని ఆదేశం



మంథని, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:మంథని మాజీ ఎమ్మెల్యే , పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్టా మధు భార్య మంథని మున్సిపల్ ఛైర్ పర్సన్ పుట్టా శైలజకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. హైకోర్టు లాయర్ వామన్ రావు హత్యకేసులో శైలజను విచారణకు హాజరు కావాలని కోరడంతో ఆమె ఆదివారం రామగుండం కమిషనరేట్ పోలీసులు ఎదటు హాజరయినట్లు తెలుస్తోంది.మరోవైపు పుట్టా మధును అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడ్ని విచారిస్తున్నారు. ఏపీలోని భీమవరంలో ఓ స్నేహితుడి ఇంట్లో ఉన్న మధును అదుపులోకి తీసుకున్నట్లు రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. సంచలనం సృష్టించిన న్యాయవాది వామన్‌రావు దంపతుల హత్య కేసులో విచారణ కోసం శనివారం ఆయనను రామగుండం తీసుకొచ్చారు. వామన్‌రావు తండ్రి కిషన్‌రావు గతనెల 16న ఐజీ నాగిరెడ్డికి చేసిన ఫిర్యాదులో పుట్ట మధు ప్రమేయంపై ఆరోపణలు చేశారు.ఈ జంట హత్యల కేసులో ప్రధాన నిందితులకు పుట్ట మధు రూ.2 కోట్లు సుపారీ ఇచ్చారని, ప్రధాన నిందితుడు కుంట శ్రీను జైల్లో ఉన్నప్పటికీ అతని స్వగ్రామంలో ఇంటి నిర్మాణం వేగంగా జరుగుతోందని, దీని వెనకాల జెడ్పీ చైర్మన్ ఉన్నారని, దీనిపై పూర్తి **(మిగతా 2లో...)**


# సముద్రంలో కూలిన చైనా రాకెట్

**తిరుగు ప్రయాణంలో నియంత్రణ కోల్పోయిన రాకెట్**

**సముద్ర జలాల్లో కూలిపోయిన రాకెట్ శకలాలు**

**హిందూ మహాసముద్రంలో కూలిపోయినట్టు చైనా అంతరిక్ష సంస్థ వెల్లడి**

**అంతరిక్ష కేంద్రం నిర్మాణానికి చైనా ప్రయత్నాలు**



చైనా, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసిన చైనా రాకెట్.. హిందూ మహాసముద్రంలో కూలిపోయింది. చైనా ఏప్రిల్ 29న ప్రయోగించిన లాంగ్ మార్చ్-బి రాకెట్ నియంత్రణ కోల్పోయి కక్ష్య నుంచి భూమిపైకి దూసుకొచ్చిన విషయం తెలిసిందే. ఆదివారం ఈ రాకెట్ శకలాలు భూ వాతావరణంలోకి ప్రవేశించగానే మండిపోయినట్టు గుర్తించారు. తర్వాత ఇవి హిందూ మహాసముద్రంలో కూలిపోయినట్టు చైనా అంతరిక్ష సంస్థ ప్రకటించింది. ఈ రాకెట్ బరువు 18 టన్నులు కాగా.. అమెరికా, రష్యా, ఐరోపా సమాఖ్యలకు పోటీగా అంతరిక్షంలో సొంత స్టేషన్ ఏర్పాటుకు చైనా ప్రయత్నించింది. ‘‘పర్యవేక్షణ, విశ్లేషణ తరువాత మే 9న ఉదయం 10.24 గంటలకు లాంగ్ మార్చ్ 5బి యావో-2 వాహనం చివరి దశ శిథిలాలు భూ వాతావరణంలోకి ప్రవేశించాయి. 72.47 ీ తూర్పు రేఖాంశం, 2.65 ీఉత్తర అక్షాంశం వద్ద హిందూ మహాసముద్రంలో కూలిపోయాయి” అని చైనా మీడియా సీసీటీవీ వెల్లడించింది. లాంగ్‌మార్చ్-5బి వల్ల నష్టం జరిగే అవకాశాలు చాలా తక్కువని, రాకెట్ శకలాలు భూమిని తాకే లోపు వాతావరణంలోనే మండిపోతాయని శుక్రవారం చైనా ప్రకటించిన విషయం తెలిసిందే.అంతరిక్షంలో సొంత స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో భాగంగా చైనా మొదటి మాడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మించడం కోసం ఏప్రిల్ 29న లాంగ్‌మార్చ్ 5బి రాకెట్ తియాన్హే స్పేస్ మ్యాడుల్‌ను 300 కిలోమీటర్ల ఎత్తున కక్ష్యలోకి చేర్చింది. అక్కడ నియంత్రణ కోల్పోయిన రాకెట్ శకలాలు భూమి మీదకు దూసుకొచ్చాయి. **(మిగతా 2లో...)**

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ఆక్సిజన్ తో ఆయువు నిలుపుతాము

## జెకెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆక్సీజన్ కాన్ స్టంట్రేటర్స్ పంపిణీ మాజీ చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




వికారాబాద్ మే 09 ప్రజాపాలన బ్యూరో : కరోనా మహమ్మారి ఆయువు తీయాలని చూస్తే ఆక్సిజన్ సరఫరా చేసి తాము ఆయువు నిలుపుతామని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోవిడ్ బాధితలకు భరోసా కల్పించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని శ్రీ సాయి డెంటల్ కళాశాల ఆవరణలో జస్టిస్ కొండ మాధవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆక్సిజన్ కాన్ స్టంట్రేషన్ యంత్రాలను పంపిణీ చేశారు. కరోనా మహమ్మారి సోకితే ఆక్సిజన్ అందకుండా వ్యక్తిపై దాడి చేసి ప్రాణాలను హరిస్తుందని అన్నారు. కరోనా బాధితులకు ఆక్సిజన్ అందాలి అంటేనే ఆకాశం అంత ఎత్తులో ఆక్సిజన్ ధరలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కరోనా బాధితులకు ఆక్సిజన్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నిరుపేద కోవిడ్ బాధితుల కోసమే ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలను నిలపాలనే లక్ష్యంతో జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కోవిడ్ బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం కంటే కోవిడ్ బాధితులు పది రెట్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. జేకేఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ నిరుద్యోగ యువతకు ఎన్ 95 కంటే సురక్షితమైన ప్రత్యేమైన మాస్కుల తయారీలో శిక్షణ ఇచ్చామని వివరించారు. మా శారదా ఆసుపత్రిలో తర్ఫీదు పొందిన వైద్య సిబ్బందిచే ఆక్సిజన్ అందిస్తామని అన్నారు. ఇందులో భాగంగా జెకెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్మనీ దేశం నుండి 25 ఆక్సిజన్ కాన్సన్ట్రేటేషన్ యంత్రాలను తెప్పించామని పేర్కొన్నారు. ఇందులో 13 ఆక్సిజన్ కాన్ స్టంట్రేషన్ యంత్రాలను మా శారదా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. చైనా సరఫరా చేసే ఆక్సిజన్ కాన్ స్టంట్రేషన్ కంటే 99.99 శాతం ఉత్తమమైనవని అన్నారు. కరోనాను ఆరోగ్య శ్రీ లో చేర్చాలని సూచించారు. కరోన సెకండ్ వేవ్ విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజలు అందరు తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అంబదాస్, మేనేజర్ రహీమున్నీసా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, రెడ్యా నాయక్, చావల శ్రీనివాన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా శైలజకు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

స్థాయిలో విచారణ జరపాలని వామన్‌రావు తండ్రి కిషన్‌రావు ఈనెల 16న ఐజీ నాగిరెడ్డికి పిర్యాదు చేశారు. మరోవైపు పోలీసుల అదుపులో ఉన్న పుట్టా మధు విచారణ కొనసాగుతోంది. లాయర్ హత్యకు ముందు రూ. 2 కోట్లు ఎందుకు డ్రా చేశారనే కోణంలో విచారిస్తున్నారు. ఆ సొమ్ము ఎవరికి ఇచ్చారనే దానిపై ఆరా తీస్తున్నారు.

## సముద్రంలో కూలిన చైనా రాకెట్

(మొదటి పేజీ తరువాయి)

చైనా ప్రయోగించిన లాంగ్ మార్చ్ 5బీ రాకెట్ సముద్రంలో కాకుండా భూమిపై పడుతుందనే ప్రచారం జరిగింది. దీని శిథిలాలు ఏ ప్రాంతంలో పడతాయే అర్థంకాక శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, చివరకు హిందూ సముద్ర జలాల్లో కూలిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ భూమిపై పడుంటే భారీ ప్రాణ నష్టం జరిగుండేంది. ఈ రాకెట్‌ను అమెరికా సైన్యం కూల్చివేయడానికి ప్రయత్నిస్తోందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆ దేశ రక్షశాఖ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్ ఖండించారు.

## కన్న తల్లిని వదిలేసిన కొడుకు ఆదరించిన మధిర రెస్క్యూ టీం



మధురమే 09, ప్రజాపాలన ప్రతినిధి:మధిరలో. గద్దల రాహేల్అమ్మకు. ఇద్దరు కొడుకులు ఒక కూతురు. ఇద్దరు కొడుకులు తల్లి వద్దే ఉంటూ ఎస్సీ కాలనీ మధిరలో జీవిస్తున్నారు. కూతురు హైదరాబాదులో ఉంటున్నది. ఇంతలో కరోనా మహమ్మారి తల్లి రాహేలు అమ్మకు సోకటంతో . పెద్ద కొడుకు పట్టించుకోకుండా. తన భార్యను తీసుకుని ఇల్లు విడిచి వెళ్లిపోయాడు. చిన్న కొడుకుకు కూడా అవే లక్షణాలు ఉండటంతో.. చిన్న కోడలు పిల్లలు ఇల్లు వదిలి వెళ్ళిపోయారు. కూతురు కు సంప్రదించిన పట్టించుకోకపోవడంతో. ఆ పరిస్థితుల్లో రాహెల్ అమ్మ ఆమె చిన్న కొడుకు . మానసిక క్షోభ అనుభవిస్తూ. ఇంకా కృంగిపోయి అనారోగ్య పాలై.. కనీసం తినటానికి తిండి లేక ఇబ్బంది పడుతూ ఉండగా.. ఆ వార్డు కౌన్సిలర్ .గద్దల మాధురి గారి భర్త గద్దల నాని .మధిర రెస్క్యూ టీం కు సంప్రదించగా. దోర్నాల రామకృష్ణ నిస్సి హరిణి వారి వద్దకు వెళ్లి. విచారించి.. 108కు సమాచారం అందించగా. 108 సిబ్బంది.. వెంటనే రాహేల్ అమ్మను ఆమె చిన్న కొడుకును. ఖమ్మం తరలించడం జరిగింది.. మాతృ దినోత్సవం నాడు కన్నతల్లికి ఇటువంటి పరిస్థితి రావడంతో చుట్టుపక్కల పలువురు. విచారణ వ్యక్తం చేశారు.

## ఆందోళనలో ధాన్యం రైతులు :సిపిఎం



మధిర, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం లోని పలు గ్రామాల్లో ధాన్యం పండించిన రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని లిసిపిఎం పార్టీ మధిర రూరల్ మండల కార్యదర్శి మంద సైదులులి అన్నారు. ఈరోజు మధిర మండలం ఖమ్మం పాడు గ్రామం లో ధాన్యం రైతు లా కల్లా ల ను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల బ్రోకర్లు అడ్డగోలుగా అడుగుతున్నారని పండించిన పంటకు తెలంగాణలో గిట్టుబాటు లేక మార్కెట్ లేక రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నరని మరియు వాతావరణంలో మార్పులు అకాల వర్షాలకు పంటను కాపాడుకోలేక రైతులు సతమతమవుతున్న అని సిపిఎం పార్టీ బృందం ముందు వాపోయారు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని పార్టీ లిపట్టణ కార్యదర్శి శీలం నరసింహారావులి పట్టణ మండల నాయకులు లిఓట్ల శంకర్రావు పడకంటి మురళి వడ్రాణం మధు వాడి త్య లాలు రైతులులి పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ అధికారులకు, పాలకులకు విజ్ఞప్త మధిర ప్రజలు పట్టణగోడు వినండి



మధిర మే 09, ప్రజాపాలన ప్రతినిధి:మధిర లో స్వచ్ఛంద లాక్ డౌన్ ను ప్రకటించాలి బెజవాడ రవి డిమాండ్. రవి అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూమధిర మున్సిపాలిటీ చైర్మన్ గారు మరియు కౌన్సిలర్ గార్లందరికి చేతులు జోడించి చేయు విన్నవము మధిరలో స్వచ్ఛంద లాక్ డౌన్ ను పెట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు విజ్ఞప్తి చేశారు. మధిరలో కరోనాతో ప్రతిరోజు మరణాలు సంభవిస్తున్నాయి. అనేకమంది కరోనా బారినపడి కొందరు హాస్పిటల్ ఖర్చులు భరించలేక ప్రాణాలు విడుస్తుంటే,కొందరు అరకొరగా సౌకర్యాలు వున్న హాస్పిటల్స్ లోచేరి ఆర్థికంగా చితికిపోతున్నారు, కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంకా ఎంత మంది కరోనాతో మనకు దూరం అవుతారో అనే ఆందోళన ముఖ్యంగా మధిర పట్టణ ప్రజలలో ఉంది. మధిరలో వున్న అన్ని రాజకీయ పార్టీలు ముక్త కంఠం తో పరిస్థితిని కరోనా తీవ్రతను చేర్మెన్ గారి దృష్టికి తీసుకు వచ్చినా ఇంతవరకు కరోనా నుండి మధిర ప్రజలను ఎలా రక్షించాలి అనే విషయమై ఆల్ పార్టీ మీటింగ్ లు కానీ, అత్యవసర కౌన్సిల్ మీటింగులు కానీ,మధిరలోని డాక్టర్లు, మేధావులు, అధికారులతో కానీ, సంప్రందించిన పాపాణపోలేదు. ఈరోజు మదర్స్ డే ఇటువంటి గొప్పరోజున మధిర హరిజనవాడ లో ఉంటున్న ఒకతల్లి పేరు రాహెలమ్మ ముగ్గురు పిల్లల తల్లీ కరోనాతో నిస్సహాయంగా ఆర్థిక ఇబ్బందులతో ఎదురుచూసిన పరిస్థితి మధిర ప్రజల మనసును కలచి వేస్తుంది. ఇలాగే బయటకు చెప్పుకోలేని ఎందరో తల్లులు, తండ్రులు, బిడ్డలు, ఆక్రందన మీ చెవులకు ఎక్కకపోవడం చాలా బాధకారం, మధిర మండలంలో ని పలుగ్రామాలు స్వచ్ఛంద లాక్ డౌన్ చేస్తున్నాయి. మధిరలో కూడా వ్యాపారస్థులు, స్వచ్ఛందంగా వ్యాపార సమయాన్ని కదిస్తున్నాం.మధిర పట్టణ ప్రజలు,మేధావులు,డాక్టర్లు వ్యాపారవర్గాలు, రాజకీయ పార్టీలను కలుపుకొని మధిర పట్టణ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు స్వచ్ఛంద లాక్ డౌన్ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం.

## గ్రామ ప్రజలను కరోనాపై వినూత్న రీతిలో చైతన్య పరుస్తున్నా సర్పంచ్ మాటూరు పేట



మధిర మే 09, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలంమండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో సర్పంచ్ రావూరి శివనాగ కుమారి ప్రజలకు కరోనాపై వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తూ,వారికి సరైన జాగ్రత్తలు పాటించాలని చెబుతూ, దానిలో భాగంగా గ్రామ ప్రారంభంలో ఉన్నటువంటి భారత స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి మాస్క్ ఏర్పాటు చేయించడం జరిగింది. ఆనాడు ఆంగ్లేయులను సుభాష్ చంద్రబోస్ లిసాయుధ పోరాటమనేలి ఆయుధంతో తరిమికొట్టి, ఆ విధానాన్ని ఆచరణలో పెట్టాడు. నేతాజీని ఆదర్శంగా తీసుకున్న సర్పంచ్ ఆంగ్లేయులు కంటే ప్రమాదకరమైన కరోనా లాంటి విపత్కర పరిస్థితిని లిమాస్క్‌లి ద్వారా మాత్రమే తరిమి కొట్టవచ్చునని వినూత్న ప్రచారానికి తెరలేపారు. ఈ వినూత్న ప్రచారం తో ప్రజల్లో అవగాహన కలిగి ఇళ్ల నుండి ఎవరు మాస్కు లేకుండా బయటకు రావడం లేదు. ఇది చూసిన చుట్టుపక్కల గ్రామస్తులు కరోనాని ఎదుర్కోవడంలో మాటూరుపేట గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నారు. పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు సర్పంచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది:కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్



మేడిపల్లి, మే9 (ప్రజాపాలన ప్రతినిధి) :సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ కు చెందిన రాములు జగదీశ్వర్ రావు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి 60 వేల రూపాయలను కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సహాయంతో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ మంజూరు చేయించారు. ఈమేరకు కార్పొరేటర్ మంత్రి మల్లారెడ్డి నివాసంలో రాములు జగదీశ్వర్ రావుకు 60 వేల రూపాయల చెక్కును మంత్రి చేతులమీదుగా కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న, డివిజన్ టీఆర్ఎస్అధ్యక్షులుమేకలశ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో త్వరలో ఆక్సిజన్ బెడ్లు ఏర్పాటు చేస్తాం

### రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ మే 09 ప్రజాపాలన బ్యూరో : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ టిపిసిఆర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని, తాండూరు పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన కోవిడ్ కేర్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఆక్సిజన్ బెడ్స్ కూడా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఫీవర్ సర్వేలో గుర్తించిన అనుమానితులను పర్యవేక్షిస్తున్నారు. అనుమానం ఉన్న వారికి టెస్టులు నిర్వహించి సంబంధిత జాగ్రత్తలు తీసుకోమని అవగాహన కల్పించారు. ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ప్రజలు కూడా తప్పనిసరిగా మాస్కు ధరించి అత్యవసర సమయంలోనే బయటకు రావాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలన్నారు. వికారాబాద్ జిల్లాలో కోవిడ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 18005996863 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చని ప్రజలు కోవిడ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కోవిడ్ వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, టిఎస్ఈడబ్ల్యూఐడిసి చైర్మన్ నాగేందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, తాండూర్ చైర్ పర్సన్ స్వప్న, పార్టీ నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో బాధపడుతున్న గల్ఫ్ కార్మికున్ని ఇంటికి చేర్చిన గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక



కథలాపూర్, మే 09(ప్రజా పాలన ప్రతినిధి): తక్కలపెల్లి గ్రామానికి చెందిన దేశవేని రమేష్ సౌదీ అరేబియాలో పక్షవాతంతో బాధపడుతున్నడగా ,కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వహించడంతో ఈ విషయం గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సంస్థకు తెలియగానే. ఇంటికి పంపించేందుకు సభ్యులు విరాళాలు సేకరించి విమాన టికెట్ సమకూర్చారు. నిరుపేద గల్ఫ్ కార్మికుడిని తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సౌదీ అధ్యక్షుడు బడుగు లక్ష్మణ్ తెలంగాణ ప్రభుత్వానికి విన్నపం తెలియజేశాడు.

## పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం - ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, మే 09 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ పట్టణంలోని మూడు డ్రైన్ల నిర్మాణానికి పట్టణంలోని 15 వ వార్డులో సీసీ డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో 50 ఏండ్ల క్రితం నాటి పైపులైన్లు ఉన్నాయని కొన్నిచోట్ల పగలడంతో మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్నామని అన్నారు. పట్టణంలో ప్రధానంగా 2 స్మశాన వాటికల నిర్మాణం కొనసాగుతుందని మోతే చింతకుంటవాడలో 80 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. శంకులపల్లెలో ఎస్సి బిసిల కోసం నిర్మిస్తున్న స్మశానవాటిక పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. కరోనా సోకినట్టు లక్షణాలు కనిపిస్తే తక్షణమే పరీక్షలు చేసుకోవాలని కోరారు. అప్రమత్తత స్వీయ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్ కౌన్సిలర్లు కూతురు రాజేష్ కూతురు పద్మ శేఖర్ కూసరి అనిల్ వారణాసి మల్లవ్వ తిరుమలయ్య నాయకులు నరేష్ రాజు అభి మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9,10 వార్డుల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్నమల్లాది వాసు



మధిర,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9,10 వార్డుల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆ వార్డు కౌన్సిలర్ మల్లాది వాసు పేర్కొన్నారు ఆదివారం వార్డుల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా, చూసుకోవాలన్నారు. అంతేకాకుండా నిరుపయోగంగా ఉన్న పాత టైర్లు,కూలర్లు, కొబ్బరి బోండాలను తొలగించాలని ఆయన కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# జాతీయ రాజకీయాలపై బెంగాల్ ఫలితాల ప్రభావం?



ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు చేసే వాగ్దానాలు, పలికే ప్రగల్భాలు ఎలాఉన్నా అంతిమంగా ప్రజలు ఇచ్చే తీర్పే ప్రజాస్వామ్య మనుగడకు మూల ఔషదంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బతికిస్తుంది. నాలుగు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి శాసన సభలకు జరిగిన ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు నిస్సందేహంగా ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసింది. అందులో ఏ మాత్రం సందేహంలేదు. ముఖ్యంగా అధికారాన్ని ఎవరికీ ఇచ్చిన ప్రతిపక్షాన్ని విస్మరించలేదు. ప్రజాస్వామ్యం మనుగడకు ప్రతిపక్షాల అవసరాన్ని ప్రజలు గుర్తించారు. ఇదొక శుభ పరిణామం. ఎన్నికలు జరిగన ఐదు రాష్ట్రాలలో మూడు రాష్ట్రాలు అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళలలో ఓటర్లు అధికార పార్టీకి మళ్ళీ మరో అవకాశం ఇచ్చారు. అస్సాంలో బీజేపీ, బెంగాల్లో తృణమూల్, కేరళలో వామపక్ష కూటమి అధికారాన్ని నిలబెట్టు కున్నాయి. తమిళనాడులో, అన్నాడీఎంకే,పుదుచ్చేరిలో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయాయి. డిఎంకే అధినాయకుడు కరుణానిధి,అన్నా డిఎంకే అధినాయకురాలు జయలలిత లేకుండా జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో, ఎంకే స్టాలిన్ సారధ్యంలోని డిఎంకే అధికారాన్ని హస్త గతం చేసుకుంది. పుదుచ్చేరీలో బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. పుదుచ్చేరీలో బీజేపీ బలం నామమాత్రమే. 30 స్థానాలున్న అసెంబ్లీలో బీజేపీకి దక్కింది ఆరు స్థానాలు మాత్రమే. అయితే బీజేపీ మిత్ర పక్షం ఎన్ఆర్సీ 10 స్థానాలు గెలుచుకుంది. దాంతో, తొలిసారిగా, బీజేపీ శాసనసభలో అడుగుపెట్టింది. అది కూడా అధికార పార్టీగా ఎంట్రీ ఇచ్చింది. అలాగే, ఉత్తరాది పార్టీగా అక్కడి ప్రజలు ఇంతవరకు దూరం పెట్టిన, ద్రవిడ రాష్ట్రం తమిళనాడులో డిఎంకేతో పొత్తు పెట్టుకున్న బీజేపీ ఇన్నేళ్ళలో తొలిసారిగా నాలుగు స్థానాలు గెలుచుకుంది. సంఖ్యా పరంగా చూస్తే, ఇదేమంత గొప్ప విజయం అనిపించుకోదు, కానీ, ఇంతవరకు ఉనికే లేని తమిళ రాజకీయాల్లో అంతో ఇంతో స్థానం సంపాదించుకోవడం చెప్పుకో దగ్గ విశేషమే. పొరుగున ఉన్న కేంద్ర పాలిత ప్రాంతంలో అధికారంలోకి రావడం ఒక విధంగా విశేషమే. అందరి చూపు బెంగాల్ పై కేంద్రీకృతం కావడంతో, మిగిలిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు పక్కకు పోయి, బెంగాల్ ఒక్కటే, నేషనల్ ఫోకస్'లోకి వచ్చింది.అయితే, బెంగాల్ విషయంలోనూ, బీజేపీ అధికారంలోకి రాలేదన్న ఆనందమో మరేమో గానీ, చాలా వరకు మీడియా సంస్థలు, రాజకీయ విశ్లేషకులు బెంగాల్లో బీజేపీ బలం గణనీయంగా పెరిగిందనే వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. అలాగే, రాష్ట్రాన్ని సుమారు 60 ఏళ్లకు పైగా పాలించిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు నామరూపాలు లేకుండా తుడిచి పెట్టుకో పోయాయి అనే విషయాన్ని కూడా మేధావులు, విశ్లేషకులు అంతగా పట్టించుకోవడం లేదు. బహుశా ఆ రెండు పార్టీలను మేధావులు, విశ్లేషకులు చరిత్రలో కలిపెసారో ఏమో.. అదలా ఉంచి బీజేపీ విషయానికి వస్తే ఐదేళ్ళ క్రితం, 2016లో కేవలం మూడంటే మూడు అసెంబ్లీ స్థానాలలో మాత్రమే విజయం సాధించిన బీజేపీ ఈ ఎన్నికలలో అదే మూడు తక్కువ 80 స్థానాల్లో (77) విజయం సాధించింది. అదే సమయంలో గత ఎన్నికల్లో 70 స్థానాలో గెలిచిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ కూటమి కనీసం ఒక్క స్థానంలోనూ విజయం సాధించలేక పోయింది. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానాన్ని కమల దళం పూర్తిగా కబ్జా చేసింది. ఇది కూడా మాములు విజయం కాదు. అసలు ఉనికే లేని చోట ఇతర ప్రతిపక్షాలను పూర్తిగా భూస్థాపితం చేసి, అధికార పార్టీకి ప్రధాన ప్రత్యర్థిగా ఎదిగి రావడం సామాన్య విషయం, సాధారణ విజయం కాదు. అయితే, సంవత్సరం క్రితం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 18 స్థానాలు గెలుచుకోవడంతో , ఆ ఫలితాలతో పోల్చుకుని బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశించిన కమల దళం అభిమానులకు, బీజేపీ అధికారంలోకి వస్తుందని భయపడిన మిత్రులకు మాత్రం నిరాశే మిగిలింది. లోక్ సభ ఎన్నికల నుంచి బెంగాల్లో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలపై ఆశలు పెంచుకుంది. అధికారం కోసం 'అతిగా' శ్రమించింది. ప్రధాని నరేంద్ర మోడీ, హోమ్ మంత్రి, పార్టీ ప్రధాన వ్యూహ కర్త అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇంకా అనేక మంది కేంద్ర మంత్రులు, ఇతర అగ్ర నేతలు, చాలా ముమ్మరంగా ప్రచారం సాగించారు. ముఖ్యంగా అమిత్ షా 200 ప్లస్ మంత్రంతో సాగించిన ప్రచారం ఫలించక పోవడంతో, బీజేపీ ఓడి పోయిందనే భావన ఏర్పడింది. కానీ, నిజానికి ఓడి పోయింది కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు, తృణమూల్ అధికారాన్ని నిలుపుకుంది. బీజేపీ ఒక్కటే బలాన్ని పెంచుకుంది. ఒక్క బెంగాల్ లోనే కాదు మొత్తంగా చూసినా, ఈ ఎన్నికలలో ఎక్కువగా లాభపడిన, బలపడిన పార్టీ బీజేపీ. అస్సాంలో అధికారం నిలుపుకుంది. పుదుచ్చేరీలో అధికారంలోకి వచ్చింది. బెంగాల్లో బలమైన ప్రతిపక్షం స్థాయికి ఎదిగింది. తమిళనాడులోనూ, 'ఉన్నాను' అనుపించుకుంది. ఒక్క కేరళలో మాత్రమే ఉన్న ఒక్కసీటును కూడా నిలుపుకోలేక పోయింది. మరో వంక కాంగ్రెస్ పార్టీ పుదుచ్చేరిలో అధికారం కోల్పోయింది. కేరళలో ఆనవాయితీకి భిన్నంగా కాంగ్రెస్ సారధ్యంలోని యూడీఎఫ్ కూటమి ఓడి పోయింది. గత లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 20 స్థానాలకు గానూ 15 స్థానాలలో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ, అసెంబ్లీ ఎన్నికల్లో చతికిల పడింది. తమిళనాడులో, డిఎంకే మిత్ర పక్షంగా కొద్దిగా మెరుగైన ఫలితాలు సాధించింది. కొద్దిపాటి ఊరట లభించిది. జాతీయ రాజకీయాలను విశ్లేషించుకుంటే జాతీయ స్థాయిలో బీజేపీ ప్రత్యాన్మాయంగా నిలవగలిగే జాతీయ పార్టీ, ప్రస్తుతానికి అయితే ఏదీ లేదు. అది బెంగాల్లో మమత అయిన మరో రాష్ట్రంలో మరో పార్టీ అయినా బీజేపీకి ప్రాంతీయ పార్టీలే ప్రధాన ప్రత్యర్ధి పార్టీలు. బెంగాల్లో, బీజేపీ ఓటమికి ఇంకా చాలా కారణాలు ఉన్నా, ముఖ్యమంత్రి 'చెహరా' ముఖం లేక పోవడం కూడా ఒక ప్రధాన కారణం. లోక్ సభ ఎన్నికల్లో, ప్రతిపక్షాల పరిస్థితి కూడా అదే. అదీగాక, పరిణతి చెందిన భారతీయ ఓటరు ఏ ఎన్నికలకు ఆ ఎన్నికల్లో ప్రత్యేకంగానే తీర్పు నిస్తున్నారు. కాబట్టి, బెంగాల్లో, ఆశించిన ఫలితాలు సాధించలేక పోయింది కాబట్టి, బీజేపీ పనైపోయిందని అనుకోవడం రాజకీయ విజ్ఞత, వివేకం అనిపించుకోదు. అలాగే, బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని అనుకోలేము. రాజకీయాలు నిశ్చలన చిత్రాలు కాదు.. చలనచిత్రాలు ఏఆటీఆఊ డూ సీన్ మారుతూ ఉంటుంది. అందుకే రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చని అంటారు.

## కరోనాను అరికట్టడానికి ప్రజలు సహకరించాలి:కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు



మేడిపల్లి, మే9 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా వైరస్ వ్యాప్తి రెండోదశలో విజృంభిస్తున్న తరుణంలో వైరస్ ను అరికట్టడానికి ప్రజలు సహకరించాలని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. వైరస్ వ్యాప్తి అరికట్టడంలో ముందస్తు చర్యల్లో భాగంగా డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరోనా పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటూ, ముఖాలకు మాస్క్ లు, భౌతిక దూరాన్ని పాటించాలని తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ కరోనా వైరస్ ను అరికట్టడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి శైలేందర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పరివేద వెంకటేశ్వరరావు, ఆది సత్యనారాయణ, రావి యాదగిరి రెడ్డి, రాంబ్రహ్మం,వేముల వెంకట్ రెడ్డి , సందీప్ పాల్గొన్నారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రంలో రైతన్నలతో ఎమ్మెల్యే మాటమంతి

జగిత్యాల, మే 09 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల నుండి రాయికల్ వెళ్లే మార్గమధ్యలో శంకులపల్లె వరిదాన్యం కొనుగోలు కేంద్రంలో ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ కొనుగోళ్ల తీరుపై రైతన్నలతో ముచ్చడించారు. శంకులపల్లె వద్ద ప్యాక్స్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చూసిన ఎమ్మెల్యే కాసేపు ఆగి కొనుగోలుపై ఆరా తీశారు. కొనుగోలు తీరుపై ఇంచార్జితో మాట్లాడగా కొనుగోలు కేంద్రంలో రైస్ మిల్లులతో ఎలాంటి ఇబ్బందులు లేవని ధాన్యం సేకరణ సజావుగా సాగుతుందని అనడంతో రైతులు సంతోషపడగా ఎమ్మెల్యే హర్షంవ్యక్తం చేశారు. దేశం మొత్తంలోనే అత్యధిక పంట తెలంగాణలో పండిందని రైతులు ధాన్యాన్ని తప్ప తాలు లేకుండ తేవాలని నాణ్యమైన ధాన్యానికి కటింగులు ఉ ండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోట మల్లికార్జున్ నరేష్ రాజు తదితరులు ఉన్నారు.






ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 10, మే 2021

# ఫాసిజంపై ప్రజా విజయం

ఫాసిజం మీద తిరుగులేని విజయాన్ని సోవియట్ రెడార్మీ సాధించి బెర్లిన్ రీచ్‌స్టాగ్ భవనంపై ఎర్ర జెండా ఎగరేసి నేటికి 76 సంవత్సరాలు! అత్యంత పాశవికంగా, నిరంకుశంగా ఇతర దేశాల స్వాతంత్ర్యాన్ని, స్వంత దేశాలలో సైతం ప్రజాస్వామ్యాన్ని అణచివేసి ప్రపంచ మానవాళికే పెను సవాలుగా హిట్లర్ ఫాసిజం పరిణమించింది. హిట్లర్ తో చేతులు కలిపి ఇటలీ అధినేత ముసోలినీ, జపాన్ ప్రభువు టోజో అక్షరాజ్య కూటమిగా ఏర్పడ్డారు. యావత్ ప్రపంచాన్నీ తమ కైవసం చేసుకోవాలని మారణహోమం తలపెట్టారు. సోవియట్ సేనలు కామ్రేడ్ స్టాలిన్ నేతృత్వంలో, ఆ మహానేత రచించిన అపూర్వమైన వ్యూహాన్ని దిగ్విజయంగా అమలు చేశాయి. యుద్ధం మొదలైన తొలి నాళ్ళలో పొందిన విజయాలను చూసుకుని తమకీ ప్రపంచంలో ఎదురే లేదని విర్రవీగిన హిట్లర్ సైన్యాలను మట్టి కరిపించాయి. ప్రపంచానికి పట్టిన ఫాసిస్టు చీడను వదిలించాయి. ఆ విజయ స్ఫూర్తితో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా లలో శతాబ్దాల వలస పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమాలు వెల్లువెత్తాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలు నెలకొన్నాయి. ఒకే జాతికి ప్రపంచాన్ని ఏలే అర్హత ఉందన్న జాతి దురహంకారం ఫాసిజం ప్రధాన లక్షణం. ఆ ఫాసిజం ఓడిపోవడంతో, ప్రపంచం అంతటా అసంఖ్యాకంగా ఉన్న జాతులు, వాటి వాటి భిన్న, విశిష్ట సంస్కృతులు, స్వేచ్ఛాగానాలు చేయగలిగాయి. భారతదేశంలో సైతం జాతుల స్వయం నిర్ణయాధికార హక్కుల కోసం వీర తెలంగాణ సాయుధ పోరాటం, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, కాశ్మీర్ తదితర ప్రాంతాలలో ఉవ్వెత్తున జరిగిన ప్రజా ఉద్యమాలే నేటి భారత దేశపు ఫెడరల్ వ్యవస్థకు ప్రాతిపదికనేర్పరిచాయి. ఆ ఉద్యమాలు దేశ వ్యాప్తంగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగుతున్న జాతీయోద్యమానికి సంపూర్ణత్వాన్ని కల్పించాయి. 1930 దశకంలో ఏర్పడిన పెట్టుబడిదారీ సార్వత్రిక సంక్షోభం ఫాసిస్టు శక్తులు తలెత్తడానికి దోహదం చేసినట్టే 2008 నుండి ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న పెట్టుబడిదారీ సంక్షోభం ఆయా దేశాలలో నయా ఫాసిస్టు లక్షణాలున్న పార్టీలను, అధినేతలను అధికారంలో కూచోబెట్టడానికి దోహదం చేసింది. డొనాల్డ్ ట్రంప్, బోల్సనారో, పుతిన్, మక్రాన్, ఎర్డొగన్, డ్యుటుర్టె వంటి వారంతా ఆ కోవలోనివారే. వారి సరసన మోడీ కూడా నిలుస్తాడు. ఆనాడు ఫాసిస్టు ప్రమాదం గురించి ముందు నుంచే ప్రపంచాన్ని స్టాలిన్ హెచ్చరించాడు. కాని తమ అతితెలివి రాజకీయాలతో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా వంటి పెట్టుబడిదారీ దేశాలన్నీ ఆ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడమేగాక, హిట్లర్ పట్ల సానుకూలంగాను, మెతకగాను వ్యవహరించాయి. అదే హిట్లర్ కు కొమ్ములు తెచ్చింది. అదే విధంగా మన దేశంలో బిజెపి హిందూత్వ రాజకీయాల ప్రమాదం గురించి సిపిఎం, ఇతర వామపక్షాలు అద్వానీ రథయాత్ర నాటి నుండీ హెచ్చరిస్తూనే వున్నాయి. కాని కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఆ హెచ్చరికలను తోసిపుచ్చాయి. కేవలం బిజెపి పట్ల మెతకగా వ్యవహరించడమే గాక, తాను కూడా హిందూత్వ వాదినేనని చెప్పుకోడానికి కాంగ్రెస్ తాపత్రయ పడుతూనే వుంది. ఇక ప్రాంతీయ పార్టీలన్నీ దాదాపుగా బిజెపితో ఎప్పుడో ఒకప్పుడు అంటకాగినవే. ఇప్పుడు తమ పార్టీకే స్వంతంగా లోక్‌సభలో మెజారిటీ రావడంతో తన అసలు రూపం బైట పెట్టింది బిజెపి. అన్ని విధాలా దేశాన్ని, ప్రజల జీవితాలను, ప్రజాస్వామ్య వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తోంది. ఈ కరోనా మహమ్మారి సృష్టించిన విలయంలో ప్రజలను ఆదుకునే మాట అటుంచి ప్రత్యక్ష నరకం చూపిస్తోంది. బిజెపి అసలు స్వరూపం స్పష్టంగా బైటపడిన తర్వాతనైనా కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఇన్నాళ్ళూ తామనుసరించిన వైఖరులు ఎంత నష్టదాయకమో గ్రహించాలి. దేశంలో తిరిగి జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని బలంగా నెలకొల్పడానికి కలిసిరావాలి. ఆ విధంగా వాటిలో మార్పు వస్తుందా, రాదా అన్నది కాలం నిర్ణయిస్తుంది. కాని ఒకటి మాత్రం స్పష్టం. ఆనాడు ఏవిధంగా హిట్లర్ ఫాసిస్టు మూకల్ని సోవియట్ ప్రజాసైన్యం మట్టిగరిపించిందో, రానున్న కాలంలో మన దేశంలో కూడా బిజెపి ఫాసిస్టు విధానాల భరతం పట్టబోయేది ప్రజా పోరాటాలే. అప్రతిహతంగా కొనసాగుతున్న రైతన్నల ఆందోళన రాబోయే పరిణామాలకు సంకేతం.


## స్వాతంత్ర్య సమరయోధులను అనుక్షణం స్మరించుకోవాలి

డోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి దుర్గాభాయ్ దేశ్ ముఖ్ గారి వర్ధంతి మరియు సంఘ సంస్కర్త శ్రీ గోపాలకృష్ణ గోఖలే గారి జయంతి సందర్బంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు

1) దుర్గాబాయి దేశ్‌ముఖ్ పేరు పొందిన స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త మరియు రచయిత్రి. 1909వ సంవత్సరం జూలై 15వ తేదీన రాజమండ్రిలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యం నుండీ ప్రతిభాపాఠవాలను కనబరుస్తూ హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన అందించేవారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ , ఎల్.ఎల్.బి పూర్తిచేసింది. దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకుంది. తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. మహాత్ముని సూచన మేరకు మారుఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందించింది. స్త్రీ ల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన దుర్గాభాయి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది మరియు పద్మ విభూషణ్ ,నెహ్రూ లిటరసీ అవార్డు,యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందిన మహోన్నతమైన స్త్రీ మూర్తి. ఈమె మే 9 1981 న స్వర్గస్తులైనారు. 2) శ్రీ గోపాలక్రిష్ణ గోఖలే మే 9, 1866 న జన్మించారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు. గొప్ప సామాజిక సేవకుడు. కళాశాల విద్యనభ్యసించిన మొదటి తరం భారతీయుల్లో గోఖలే ప్రముఖుడు. ఇతను సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ని స్థాపించాడు. ఈయన ఫిబ్రవరి19, 1915 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనీయులైన స్వాతంత్ర సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

**పి. మహమ్మద్ రఫి**
**సామాజిక కార్యకర్త డోన్**

## అమ్మ పిలుపు !



అమ్మ పిలుపు
అపురూపం
అమ్మ మాట
అనురాగం
అమ్మ జోల పాట
మధురం
అమ్మ లాలి పాట
అద్భుతం
అమ్మ ఆప్యాయత
ఆదర్శం
అమ్మ ఆదరణ
ఒక వరం
అమ్మ ప్రేమ
అన్ని ప్రేమల
కన్నా గొప్పది
అమ్మ ఒక దేవత
అమ్మ ఒక అన్నపూర్ణ
జన్మను ప్రసాదించే తల్లి
అమ్మ అందరికీ అమ్మ
ఈలోకంలో అమ్మ
ఒక మణిదీపం
బాలల లోకంలో
కీర్తి కిరీటం అమ్మ
అమ్మకు అభినందనలు !

– ఎల

# సర్వం సమర్పయామి



నేడు జగన్ ప్రభుత్వం తమకున్న వాటాల మొత్తాన్ని అమ్మేయాలని నిర్ణయించడం, 2002లో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం కంటే కూడా అనేక విధాలుగా నష్టకరమైనది. ఎలాగంటే, ఇప్పుడు వాటాలమ్మడమంటే ప్రభుత్వం లీజుకు ఇచ్చిన 1800 ఎకరాలపై శాశ్వతంగా హక్కును కోల్పోవడమే. రెండోది, 30 సంవత్సరాలు, ఆపై మరో 20 సంవత్సరాలు రావలసిన లీజు సొమ్ము, లాభాలలో వాటా కూడా పూర్తిగా కోల్పోవలసిందే. మూడోది, 2002 ఒప్పందం ప్రకారం పోర్టు యాజమాన్యానికి అత్యధికంగా 50 సంవత్సరాల వరకు మాత్రమే ఉన్న హక్కు కాస్తా నేడు శాశ్వతమవుతుంది. ఏ రకంగా చూసినా ఇది రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరం. ఇటీవల రాష్ట్ర కేబినెట్ సమావేశంలో విశాఖ జిల్లా గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికున్న 10.39 శాతం వాటాను అదాని సంస్థకు అమ్మాలని నిర్ణయించారు. ఈ అమ్మకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.645 కోట్లు వస్తాయని కూడా అంచనా వేశారు. గంగవరం పోర్టులో నేడు డివిఎస్ రాజు కుటుంబానికి 58.11 శాతం, లాకెసైడ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ కు 31.50 శాతం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 10.39 శాతం వాటాలున్నాయి. మొదటి రెండింటి నుండి వాటాలను అదాని సంస్థ కొనేసింది. నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాలమ్మేస్తే, ఇక మొత్తం నూరు శాతం అదాని పరమవుతుంది. ఇది ఒక క్రమంలో పరిశీలిస్తే, స్టీల్ నిర్వాసితుల భూమి ద్వారా ఒక ప్రవేటు పోర్టు, దాని ద్వారా నేడు ఒక కార్పొరేట్ కంపెనీకి బదిలీ జరుగుతోంది. గంగవరం పోర్టు నిర్మాణం వెనుక పెద్ద చరిత్రే ఉంది. దేశంలోనే లోతైన ఈ పోర్టును తమ స్వంత నిధులతో నిర్మిస్తామని 1998 లోనే ప్రభుత్వ రంగ విశాఖపట్నం పోర్టు ముందుకు వచ్చింది. దీన్ని కేంద్ర ప్రభుత్వ పోర్టుల డిపార్ట్‌మెంటు కూడా ఆమోదించింది. స్టీల్‌ప్లాంట్ ఎగుమతులు, దిగుమతుల అవసరాల కనుగుణంగా ఉంటుంది కాబట్టి తామే నిర్మిస్తామని స్టీల్‌ప్లాంట్ కూడా తెలిపింది. అయితే నాటి చంద్రబాబు ప్రభుత్వం వీటిని ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వమే పిపిపి పద్ధతిలో నిర్మాణం చేబడుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. దీనికనుగుణంగా డివిఎస్ రాజు కన్సార్టియంకు (గంగవరం పోర్ట్ లిమిటెడ్) రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య 2002 లో ఒక ఒప్పందం కుదిరింది. దీని ఆధారంగా మొత్తం భూమిని యాజమాన్యానికి బదలాయించారు. ఈ ప్రైవేటు పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానికంగా పెద్ద ఉద్యమమే జరిగింది. 2005 లో నాటి రాజశేఖర రెడ్డి ప్రభుత్వం పోలీసు కాల్పులలో ఒక మత్స్య కార్మికుడి ప్రాణాలు బలిగొంది. అనేక మంది ఉద్యమకారులను నెలల తరబడి జైళ్ళలో నిర్బంధించింది. గంగవరం పోర్టుకు ప్రభుత్వ అధికారిక వివరాల ప్రకారం 2852 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. 604.96 ఎకరాల రెవిన్యూ భూమిని రూ.53.73 కోట్లకు కేటాయించింది. కొంత భూమి ప్రైవేటుగా సేకరించబడింది. ఇదికాక స్టీల్‌ప్లాంటు నుండి 1400 ఎకరాల భూమి కేటాయించేలా లేఖ రాసి (26.08.2002) కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది. ఈ 1400 ఎకరాలలో 700 ఎకరాలకు రూ. 20.82 కోట్లను అంటే ఎకరాకు రూ. 2.97 లక్షల చొప్పున పోర్టు యాజమాన్యం స్టీల్ ప్లాంటుకు చెల్లించింది. మిగిలిన 700 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం విశాఖ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతంలో భూమిని స్టీల్ ప్లాంటుకు కేటాయించింది. ఇలా స్టీల్ ప్లాంట్ భూమి 1400 ఎకరాలు, ప్రభుత్వ భూమి 273.13 ఎకరాలు, ప్రవేటు యజమానుల నుండి 126.87 ఎకరాల భూమిని సేకరించడం ద్వారా మొత్తం 1800 ఎకరాల భూమిని సమకూర్చుకుని రాష్ట్ర ప్రభుత్వం 10.39 శాతం ఈక్విటీకి గాను గంగవరం పోర్టుకు బదిలీ చేసింది. దీనికనుగుణంగా గంగవరం పోర్టుకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య 17.07.2002 న ఒక ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం ఈ భూమిని ప్రభుత్వం పోర్టు యాజమాన్యానికి 30 సంవత్సరాలకు లీజుకు ఇస్తుంది. ఇరు పక్షాల అప్పటి ఆమోదం మేరకు మరో పదేసి సంవత్సరాల చొప్పున రెండు సార్లు పొడిగించవచ్చు. ఈక్విటీ వాటాకు గాను, పోర్టు యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి మొదటి 30 సంవత్సరాలలో స్థూల ఆదాయంలో 2.1 శాతం చొప్పున చెల్లించాలి. తరువాత దీన్ని పొడిగిస్తే, 31-40 సంవత్సరాల రెట్టింపు అంటే 4.2 శాతం చేయాలి. 41-50 సంవత్సరాల మధ్య దానిపై రెట్టింపు 8.4 శాతం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జి, అమ్మకం పన్నుతో సహా అనేక మినహాయింపులు పోర్టు యాజమాన్యానికి కల్పించింది. దీనికి మించి ఈ పోర్టును విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి నుండి మినహాయించి, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ అనే ప్రత్యేక హోదా ఏర్పాటు చేసింది. దీని వల్ల విశాఖ మునిసిపాలిటీకి వీరు ఏ రకమైన పన్నులు గాని, ఇతర సెస్సులు గాని చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వం రాయితీ కల్పించింది. పోర్టు యాజమాన్యం ఈ భూమిని 13 బ్యాంకుల కన్సార్టియంలో తనఖా పెట్టి రూ.1170 కోట్లు అప్పు తీసుకుని పోర్టును నిర్మించింది. ఇలా పైసా స్వంత పెట్టుబడి లేకుండా యాజమాన్యం పోర్టును స్వాధీనం చేసుకుంది. ఇక్కడ ఇంకో మతలబు కూడా జరిగింది. అదేమిటంటే, ఈ భూమిని ప్రభుత్వం ఆగస్టు 2007న పోర్టు యాజమాన్యానికి బదలాయించింది. కానీ విచిత్రంగా రేటును మాత్రం ఒప్పందం జరిగిన 2002 నాటిదే నిర్ణయించారు. దీనర్థం ఈ ఐదేళ్ళ కాలంలో పెరిగిన భూమి విలువను ప్రభుత్వం కోల్పోయింది. దీని ఆధారంగానే 50 సంవత్సరాలకు చెల్లిస్తారు కాబట్టి, భవిష్యత్తు ఆదాయం కూడా ప్రభుత్వం కోల్పోతుంది. నాటి రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ విలువ కంటే తక్కువకు, అది కూడా ఐదు సంవత్సరాల క్రితం రేటుకు గంగవరం పోర్టుకు ఈ స్థలాన్ని కేటాయించింది. ప్రభుత్వం అప్పుడే కానీ ఆనాటి మార్కెట్ విలువకు కేటాయించి ఉండి ఉంటే, ప్రభుత్వం కనీసం 90 శాతం వాటాను కలిగి, రాష్ట్ర ప్రభుత్వ పోర్టుగా ఉండేది. ఇలా అప్పటి ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి చాలా నష్టం జరిగింది, ప్రైవేటు పోర్టుకు మాత్రం బాగా లాభం జరిగింది. దీనికి తోడు పోర్టు యాజమాన్యం ఆనాడు ఉపాధికై చేసుకున్న అనేక ఒప్పందాలను నేటికీ అమలు చేయడం లేదు. ఈ పోర్టు రాక వల్ల గంగవరం గ్రామంలో రెండు వేల మందికి పైగా గ్రామస్థులు ఉపాధి కోల్పోయారు. వీరందరికి ప్రత్యామ్నాయ వేట వృత్తి ఏర్పాటుకై జెట్టి నిర్మిస్తామని, అప్పటి వరకు ప్రతి నెలా రెండు నుండి మూడు వేల రూపాయలు చెల్లిస్తామని, 600 మందికి పోర్టులో శాశ్వత ఉపాధి కల్పిస్తామనే హామీలలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు. స్టీల్ ప్లాంటుకు బెర్తుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. అయితే అది కూడా అమలు కావడం లేదు. ఇలా అన్ని ఒప్పందాలను యాజమాన్యం ఉల్లంఘిస్తూనే ఉంది. అయినా వరుస ప్రభుత్వాలలో చలనం లేదు. నేడు జగన్ ప్రభుత్వం వీటన్నింటినీ తలదన్ని, శాశ్వతంగా తెర పడేలా తమకున్న వాటాల మొత్తాన్ని అమ్మేయాలని నిర్ణయించడం, 2002 లో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం కంటే కూడా అనేక విధాలుగా నష్టకరమైనది. ఎలాగంటే, ఇప్పుడు వాటాలమ్మడమంటే ప్రభుత్వం లీజుకు ఇచ్చిన 1800 ఎకరాలపై శాశ్వతంగా హక్కును కోల్పోవడమే. రెండోది, 30 సంవత్సరాలు, ఆపై మరో 20 సంవత్సరాలు రావలసిన లీజు సొమ్ము, లాభాలలో వాటా కూడా పూర్తిగా కోల్పోవలసిందే. మూడోది, 2002 ఒప్పందం ప్రకారం పోర్టు యాజమాన్యానికి అత్యధికంగా 50 సంవత్సరాల వరకు మాత్రమే ఉన్న హక్కు కాస్తా నేడు శాశ్వతమవుతుంది. ఇలా ఏ రకంగా చూసినా ఇది రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరం. గత ప్రభుత్వమే తీవ్ర తప్పిదాలు చేసిందనుకుంటే, నేటి ప్రభుత్వం మరింత తప్పు చేస్తోంది. నేడు ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటు ప్రకారం గజం 9,500 లెక్కన మొత్తం 1800 ఎకరాల విలువ రూ. 8276 కోట్లు. వాస్తవంగా ఇక్కడ మార్కెట్ విలువ గజం రూ. 35 వేలుంది. ఇంత విలువైన సొత్తును కేవలం రూ. 645 కోట్లకు అమ్మేయాలని నిర్ణయించడం అవివేకమే. ప్రభుత్వ ఖజానాకు మాత్రమే కాక, వృత్తి కోల్పోయిన మత్స్యకారులకు, స్టీల్‌ప్లాంటుకు కూడా మరింత నష్టం చేకూర్చేలా ప్రభుత్వ నిర్ణయం ఉంది. వీటికి మించి, అసలు గంగవరం పోర్టు లోని వాటాలను అమ్మే హక్కే 2002 ఒప్పందం ప్రకారం యాజమాన్యానికి లేదు. ఎందువల్లనంటే, ఇది కేవలం 30 సంవత్సరాలకు లీజుకు తీసుకున్న స్థలం మాత్రమే. ఇప్పటికే సగం కాలం అయిపోయింది. నడిపితే తాను నడపాలి, లేదా రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలి. అందులోనూ, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ను ప్రవేటీకరించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాపితంగా ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వానికి బలం చేకూర్చేదిగా ఉంది. వెరసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఈ నిర్ణయాలు రెండూ కలిపి రాష్ట్రాభివృద్ధికి, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తాయి. రూపాయి పెట్టుబడి లేకుండా దేశంలోనే లోతైన పోర్టుగా, రూ.500 కోట్లకు పైగా ఆదాయంతో నేడు గంగవరం పోర్టు ఎదగడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ సహకారమే. ఈ ప్రాంత ప్రజలకు నిర్బంధం, కాలుష్యం, ఉపాధి పోవడం తప్ప ఈ పోర్టు వల్ల ఒరిగిందేమీ లేదు. మత్స్యకారుల ఉపాధి, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు వంటి అంశాలన్నీ గమనంలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అదాని సంస్థకు వాటాలమ్మాలన్న ప్రతిపాదనను వెనక్కు తీసుకోవడమే కాక, మిగిలిన వాటాల అమ్మకాలను కూడా ఆమోదించరాదు. గంగవరం పోర్టును రాష్ట్ర ప్రభుత్వమే స్వాధీనం చేసుకునే చర్యలు చేపట్టాలి. కాని పక్షంలో విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలోకి తీసుకుని వచ్చేలాగైనా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి. అలా కాకుండా తన నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళితే మాత్రం అది తప్పకుండా రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరమే.

# గొల్లపల్లి మండలంలో రంజాన్ కానుకలు పంపిణీచేసిన నేతలు



గొల్లపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండలంలోని అన్ని గ్రామంలో ముస్లిం–మైనారిటీ ప్రజలకు అత్యంత పవిత్ర రంజాన్ మాస పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే కానుక దుస్తులను సంక్షేమ మైనార్టీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాలతో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మండల కో–ఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ తన స్వంత వాహనం లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదు అని ప్రతి గ్రామంలో ఉన్నా ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది అందులో భాగస్వామ్యంగా ఇబ్రహీంనగర్ గ్రామంలో ఏ ఎంసీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ తో కలిసి పంపిణీ చేశారు. తిరుమలపురం(పీ.డీ)ఇబ్రహీంనగర్, బీబీరాజ్ పల్లి రాఘవపట్నం చిల్వకోడూర్ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులకు ఇబ్రహీంనగర్ గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది.?ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంతోషమే ధ్యేయంగా సమన్వయ పాలన కొనసాగుతున్నది అని, ఇంతటి కరోనా కష్టకాలంలో సైతం ఆగని సంక్షేమ పథకాలు అమలు అవుతున్న తీరు సీఎం కేసీఆర్ పాలనకు నిదర్శనం అని? తెరాస ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రాతినిధ్యం వహిస్తున్న మైనారిటీ శాఖ ద్వారా ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికీ పెద్ద పీట వేసిందని అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో మొహమ్మద్ మహిముద్ ఖయ్యూమ్ ఇబ్రహీంనగర్ ముస్లిం నాయకులు బషీర్ సల్మాన్, సమీర్ రియాజ్ ముస్లిం పెద్దలు నాయకులు తదితరులు పాల్గొని తెలంగాణ ప్రభుత్వనికి, సీఎం కేసీఆర్ కు సంక్షేమ మైనార్టీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## బాజోజి భాస్కర్ సేవలు మరువలేనివి...

సారంగాపూర్, మే 09 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు స్వర్గీయ బాజోజి భాస్కర్ చిత్రపటానికి సారంగాపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ స్వర్గీయ భాస్కర్ విద్యార్థి దశ నుంచి క్రియాశీలక రాజకీయలో ఉంటూ ఎంతో మంది యువకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన వ్యక్తి అని వారి మృతి జిల్లా బీజేపీలో తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలుగలని కోరుకుంటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శాంతయ్య బాధినేని శేఖర్ తోట సంతోష్ తెలు నరేష్ వంగపెల్లి పవన్ బొడ్డుపెల్లి శేఖర్ కొర్రీ తిరుపతి పాల్గొన్నారు.

## మాస్క్, భౌతిక దూరాలను పాటిస్తూ కరోనను తరిమికొడదాం:కార్పొరేటర్ మంజుల రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : కరోనా నివారణ చర్యల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం, వేమనకాలని, వేమన వికర్ సేక్షన్ కాలనీలలో ఆదివారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి హైడ్రోక్లోరిక్ ద్రావణంను పిచికారి చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కరోనా నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటి జ్వరం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వేలో లక్షణాలను గుర్తించిన వెంటనే కరోనా నియంత్రణ మందులను అందజేస్తూ, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు అవసరం అయితే తప్ప బయటకి రావొద్దని, బయటకి వచ్చే వాళ్ళు తప్పనిసరిగా మాస్కు ధరించి, భౌతిక దూరాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుందర్, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, దాసు, రఘునాథ్ రెడ్డి, గౌరవ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల మేకల మండిలో పశువర్ధక శాఖ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీలు





మేడిపల్లి, మే9 (ప్రజాపాలన ప్రతినిధి) :మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల మేకల మండిని ఆదివారం నాడు రాష్ట్ర పశువర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్ ఆధ్వర్యంలో అధికారులతో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాంచందర్ మాట్లాడుతూ మేకల మండిలో ఉన్న సమస్యలతో పాటు ఇక్కడ జరుగుతున్న పరిస్థితి లన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. కార్పొరేషన్ నుండి పొల్యూషన్ కంట్రోల్ శాఖకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ నగరపాలక సంస్థ 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, టీఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్, అడ్వకేట్ శేఖర్ యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

## కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్



మేడిపల్లి, మే9 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ మరియు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కరోనా వైరస్ వ్యాప్తి నివారించడంలో భాగంగా డివిజన్లోని సాయిరామ్ నగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, న్యూ రామ్ నగర్, బొడ్రాయి, గవర్నమెంట్ పాఠశాల ప్రాంతాలలో సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింగ్ రావు, కొండల్ రెడ్డి, మాస శేఖర్,మహమూద్, కొకొండ జగన్, పరమేష్, సకినాల ప్రసాద్, సరిత, సైజాజ్, అనసూయ,బింగి శ్రీనివాస్ బాలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కరోనా పాజిటివ్..!

### యశోద ఆస్పత్రిలో చేరి చికిత్స

### ముందస్తు జాగ్రత్తగా చేరినట్లు సమాచారం



హైదరాబాద్,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కరోనా వైరస్ సంక్రమించింది. ఆదివారం నిర్వహించిన కొవిడ్ పరీక్షల్లో ఆయనకు పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. తనకు కరోనా లక్షణాలు స్వల్పంగా ఉండడంతో పరీక్ష చేయించుకున్నానని.. పాజిటివ్‌గా తేలిందని ఆయన మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆయన తన భార్యతో కలిసి హెూం ఐసోలేషన్‌లో ఉన్నట్లు ఆదివారం ఉదయం చెప్పారు. గత కొద్ది రోజులుగా తనను కలిసిన వారంతా కొవిడ్ నిబంధనల ప్రకారం.. పరీక్షలు చేయించుకుని జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు.అయితే, ఆదివారం సాయంత్రానికి తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ యశోద ఆస్పత్రిలో చేరారు. కరోనా లక్షణాలు ఉండటంతో ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారు. ముందు జాగ్రత్తగానే మంత్రి ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది.

# అక్రమ అరెస్టులు ఖండిస్తున్నా

### యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని



ఖమ్మం మే 9( ప్రజాపాలన ప్రతినిధి) : మంత్రి మల్లారెడ్డి భూకబ్జాలు భూ ఆక్రమణలు అవినీతిపై ప్రజాస్వామ్యబద్ధంగా మేడ్చల్ జిల్లా దుండిగల్ మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బల్మూర్ వెంకట్ గారి మరియు 13 మంది ఇతర నాయకుల పై 8 సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని జిల్లా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని అన్నారు ఈరోజు ఎన్ ఎస్ యు ఐ నాయకులు అక్రమ అరెస్టు నిర్బంధం పై ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జెర్రిపోతుల అంజని ఈటల రాజేందర్ గారికి ఒక న్యాయం మంత్రి మల్లారెడ్డి గారికి ఒక న్యాయం గా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వ్యవహరిస్తున్నారని యదేచ్ఛగా కబ్జాలు అవినీతి బెదిరింపులకు పాల్పడుతూ సాక్ష్యాధారాలతో దొరికిన మంత్రి మల్లారెడ్డి గారిని బర్తరఫ్ చేయాలని నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన మంత్రి మల్లారెడ్డి గారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అక్రమంగా అరెస్టు చేసి నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టిన ఎన్ ఎస్ యు ఐ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతామని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## దోమలో 20కరోనా పాజిటివ్ కేసులు నమోదు

పరిగి 8 మే ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 54 మందికి పరీక్షలు నిర్వహిచగా ఇందులో 20 మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు డా,, మునీఫ్ వెల్లడిచారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోనే ఉంటా:కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గచ్చిబౌలి నవోదయ కాలనీలో సమస్యలపై భాగంగా స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కార్యకర్తలతో పర్యటించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ దృష్టికి, కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కాలనీవాసులు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. కాలనీల్లో అవసరమైన చోట సిసి రోడ్లను, వీధిలైట్ల, మంచి నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తానని, డ్రైనేజ్ సమస్యను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోనే ఉంటూ, డివిజన్ అన్ని విధాలా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. జిహెచ్ఎంసి సిబ్బంది స్పందించకుంటే తక్షణమే నాకు ఫోన్ చేయగలరని కంచ గచ్చిబౌలి నవోదయ కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. కంచ గచ్చిబౌలి నవోదయ కాలనీ సభ్యులు పాల్గొని తమ ఇబ్బందులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వివరించారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి అధికారులతో తక్షణమే మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవోదయ కాలనీ రెసిడెంట్స్ సొసైటీ సభ్యులు , బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కౌన్సిలర్లను సన్మానించిన పద్మశాలి సంఘం

సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :అంజనీ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట మున్సిపాలిటీ లో గెలిచిన ముగ్గురు కౌన్సిలర్లను వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు , 32 కౌన్సిలర్ కౌన్సిలర్ బందారం శ్రీలత రాజు , 43 వార్డ్ కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనక రాజు మాట్లాడుతూ అంజనీ నగర్ పద్మశాలి లకు భవనం నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే తనకు అన్ని విధాల సహకరించిన పద్మశాలి కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనీ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అరగొండ గణేష్ ప్రధాన కార్యదర్శి చిలుక ఆంజనేయులు ఉపాధ్యక్షులు కో%శీ%క చంద్రం కోశాధికారి వేముల శేఖర్ సహాయ కార్యదర్శి ఆఈల భీమేష్ కార్యవర్గ సభ్యులు దూడ%శీ% నగేష్. కామునిమురళి. కొ%శీ%క బుగ్గ రాజు. బుగ్గ అశోక్ .గాలిపెల్లి నిరంజన్ .పులి చంద్రశేఖర్. అరగొండ రాజు. వేముల రామచంద్ర%శీ% .తిరుమల శ్రీనివాస్ .కూరపాటి సురేష్ .అరగొండ అజయ్ .వేముల నరసింహులు. కల్వకుంట్ల శ్రీనివాస్ .మామిడాల తిరుపతి. అరగొండ శ్రీనివాస్ .తోటి విట్టల్ .మరియు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు

## కరోనా నివారణకు ధన్వంతరి హెూమం



సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) : ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా ముప్పు పూర్తిగా తొలగిపోవాలని సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుదర్శన నరసింహ ధన్వంతరి హెూమము చేశారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని శ్రీ మోహినిపురా వెంకటేశ్వర ఆలయంలో లోకకల్యాణార్థం కరోనా నివారణ నుండి తొందరగా కోలుకోవాలని ధన్వంతరి హెూమం తో పాటుగా విశ్వక్సేన ఆరాధన పుణ్యవచనం కంకణధారణ హెూమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్, ఆలయ అర్చకులు ధర్మకర్త మండలి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కరోనా సేవలో యువత ముందుండాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు




ఖమ్మం ,మే 9,ఆదివారం (ప్రజాపాలన ప్రతినిధి) : యువత కరోనా సేవలో ముందుండాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.స్థానిక సుందరయ్య భవనం లో జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కరోణా కష్ట కాలంలో సహాయకార్యక్రమాలలో యువత ముందుండాలి అని ,ఈ మహమ్మారి వైరస్ కు అందరూ భయపడుతున్నారు అని కానీ అన్ని జాగ్రత్తలూ తీసుకోని యువత ధైర్యం గా సహయ కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా %జూవీ% పార్టీ జిల్లా నాయకులు బండి రమేష్ గారు మాట్లాడుతూ ఈ నేలలో %దీఖ% ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోణా ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సెంటర్ లో వాలంటీర్లు గా పనిచేయడానికి 60మంది డివైఎఫ్ఐ కార్యకర్తలు ముందు కు వచ్చినందుకు ఆయన అభినందించారు. అలాగే కలక్టర్ గారి ఆదేశాలతొ కరోణా బాధిలకు ఆహారం అందించేందుకు డివైఎఫ్ఐ కార్యకర్తలు ముందుకు వచ్చినందుకు ఆయన అభినందించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సహయ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఈ దేశం లో అనేక విపత్తుల సందర్భంగా సహాయ కార్యక్రమాలు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఇప్పుడు కూడా కరోణా కష్ట కాలంలో డివైఎఫ్ఐ కార్యకర్తలు ముందుండు పనిచేస్తున్నారు అని వారిని ఆదర్శంగా తీసుకొని మన జిల్లాలో కూడా సహాయ కార్యక్రమాలు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.... ఈ సమావేశం లో%జూవీ% జిల్లా నాయకులు బండి రమేష్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తో పాటు గా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల రమేష్, ఇంటూరి అశోక్, గుమ్మా ముత్తారావు,దిండు మంగపతి, రావులపాటి నాగరాజు, కూరపాటి శ్రీను, జక్కంపూడి క్రిష్ణా, కణపర్తి గిరి,దాసరి మహేందర్, షేక్ షరీఫ్, షేక్ సైదులు, గోపి, పుష్పరాజ్, మంగయ్య,అశోక్, మదు తదితరులు పాల్గొన్నారు

## దర్గాలో ట్యాంకర్ల ద్వారా హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని దర్గాలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి శనివారం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. దీంతో డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి ట్యాంకర్ల ద్వారా హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేశారు. దర్గా లో అడుగడుగున కరోనా క్రిమి సంహారక మందును స్ప్రే చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కరోన ఉధృతి నేపథ్యంలో దర్గా వాసులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విధిగా మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని, అవసరం అయితే తప్ప బయటకి రావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్యామ్ యాదవ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆ వేరియంట్ వల్లే ఇండియాలో కరోనా విలయం: డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్


న్యూఢిల్లీ,మే 09, ప్రజాపాలన ప్రతినిధి: అత్యంత వేగంగా వ్యాపించే ఆ వేరియంట్ వల్లే ఇండియాలో ఇంతటి కరోనా విలయం ఏర్పడిందని అన్నారు డబ్ల్యూహెచ్‌వో చీఫ్ సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్. ఈ వేరియంట్ వ్యాక్సిన్లనూ బోల్తా కొట్టించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ఏఎఫ్‌పీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు. కరోనాకు చెందిన %దీ%.1.617 వేరియంటే ఈ విపత్తుకు కారణమని ఆమె స్పష్టం చేశారు. దీనిని తొలిసారి ఇండియాలోనే గతేడాది అక్టోబర్‌లో గుర్తించారు. దీనిని ఒక ప్రత్యేకమైన వేరియంట్‌గా డబ్ల్యూహెచ్‌వో కూడా ఈ మధ్య లిస్ట్ చేసింది.ఇప్పటి వరకూ కరోనా వ్యాప్తిని పెంచిన వేరియంట్లు ఎన్నో ఉన్నాయని, అందులో ఇదీ ఒకటని సౌమ్య చెప్పారు. అయితే దీనిని ఇప్పటి వరకూ ఆందోళన కలిగించే వేరియంట్‌గా మాత్రం డబ్ల్యూహెచ్‌వో గుర్తించలేదు. ఈ ముద్ర పడిందంటే ఇది ఒరిజినల్ వెర్షన్ కంటే చాలా వేగంగా వ్యాపిస్తుందని, చాలా ప్రమాదకరమైందని, వ్యాక్సిన్లనూ బోల్తా కట్టిస్తుందని అర్థం. ఇప్పటికే అమెరికా, బ్రిటన్‌లాంటి దేశాలు దీనిని ఆందోళన కలిగించే వేరియంట్‌గా గుర్తించగా.. త్వరలోనే డబ్ల్యూహెచ్‌వో కూడా గుర్తిస్తుందని సౌమ్య స్వామినాథన్ వెల్లడించారు.సహజంగా లేదా వ్యాక్సిన్ల ద్వారా వచ్చిన యాంటీబాడీలను కూడా బోల్తా కొట్టించే కొన్ని మ్యుటేషన్లు ఈ %దీ% 1.617 వేరియంట్‌లో ఉన్నాయని సౌమ్య స్వామినాథన్ చెప్పారు. అందుకే దీనిని ఆందోళన కలిగించే వేరియంట్‌గా గుర్తించవచ్చని తెలిపారు. అయితే ఈ వేరియంట్‌దే మొత్తం బాధ్యత అని చెప్పలేమని, కరోనా వెళ్లిపోయిందని బాధ్యరహితంగా తిరిగారని, అందువల్లే ఈ విపత్తు అని ఆమె అభిప్రాయపడ్డారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్. ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి. మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోద మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోద మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి. దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె. రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| [illegible] | [illegible] | [illegible]0470 |
| [illegible] | [illegible] | [illegible]2529 |
| [illegible] | [illegible] | [illegible]3536 |
| [illegible] | [illegible] | [illegible]1362 |
| [illegible] | [illegible] | [illegible]5405 |
| [illegible] | [illegible] | [illegible]0339 |
| [illegible] | [illegible] | [illegible]0397 |
| [illegible] | [illegible] | [illegible]7333 |
| [illegible] | [illegible] | [illegible]3443 |


# సామాజిక విప్లవకారుడు, స్ఫూర్తి ప్రదాత జిలాని మాస్టారు

పొన్నూరు, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:బడుగు బలహీన పేద మైనారిటీ వర్గాలకు చెందిన ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలో ఒక ఉన్నత స్థానం కల్పించిన సామాజిక విప్లవకారుడు జిలాని మాస్టారు అని మాజీ కౌన్సిలర్, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు షేక్ షబ్బీర్ అన్నారు. భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీఖానాలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, అంజుమన్ ఏ ఇస్లామియా కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దివంగత జిలాని మాస్టారి సంతాపసభ జరిగింది. ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ పలువురికి స్ఫూర్తి ప్రదాత అయిన జిలాని మాస్టారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. పొన్నూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు మగ్బుల్ బేగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విషయంపై పరిపూర్ణ అవగాహన ఉన్న మేధావి జిలాని మాస్టర్ అని నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసిన అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిలాని మాస్టారు చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్, గుండు జాని, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పొన్నూరు మాజీ అధ్యక్షులు అమానుల్లా, మాము మెమన్ భాషా, రైలుపేట



కరీముల్లా, రెయిన్బో ఖాజా, మార్కెట్ అల్లా బక్షి, తదితరులు పాల్గొని జిలాని మాస్టారికి నివాళులర్పించారు. ముఫ్తి అబ్దుల్లా బేగ్ ఆధ్వర్యంలో దువా కార్యక్రమం జరిగింది. అనంతరం ఐలాండ్ సెంటర్లో జిలాని మాస్టారి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

# ఆన్‌లైన్లో మద్యం అమ్మకం.. లాక్‌డౌన్‌లో ప్రభుత్వం పర్మిషన్..



న్యూఢిల్లీ, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:దేశంలో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. సెకండ్ వేవ్ దెబ్బకు అనేక రాష్ట్రాలు కఠిన ఆంక్షలు విధించాయి. పలు స్టేట్స్ నైట్ కర్ఫ్యూకే పరిమితమైతే.. ఇంకొన్ని రాష్ట్రాలు సంపూర్ణ లాక్‌డౌన్ అమలు చేస్తున్నాయి. కేవలం నిత్యావసరాల కొనుగోళ్లకు మాత్రమే అనుమతి ఇస్తున్నాయి. దీంతో, బార్లు, వైన్లు, పబ్బులు బంద్ అయ్యాయి. పాపం.. మందుబాబులు నాలుక తడారిపోయి నానా యాతన పడుతున్నారు. మద్యానికి అలవాటు అయిన వాళ్లు.. మద్యం ప్రియులకు తెగ ఇబ్బందిగా ఉంది. ఎన్ని రోజులైనా లాక్‌డౌన్ పెట్టుకోండి కానీ.. రోజూ ఓ గంటైనా వైన్స్ తెరవండి అంటూ ప్రభుత్వాలకు తెగ రిక్వెస్టులు పంపుతున్నారు. ఎట్టకేలకు.. మందు బాబులు అభ్యర్థనను ఓ రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుంది. మద్యం ప్రియులకు మందు ఎంత ముఖ్యమో గుర్తించింది. అయితే, వైన్ షాపులు తెరిచేందుకు మాత్రం పర్మిషన్ ఇవ్వలేదు కానీ.. లాక్‌డైన్ ఉన్నంత కాలం ఆ రాష్ట్రంలో ఆన్‌లైన్లో లిక్కర్ హెూం డెలివరీకి మాత్రం ఛత్తీస్‌గఢ్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సోమవారం నుంచే ఈ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. ఆన్ లైన్ లిక్కర్ ఆర్డర్ చేసేందుకు.. మద్యాన్ని హెూం డెలివరీ చేసేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ యాప్‌ను తయారు చేసింది. 'సీఎస్ఎంసీఎల్' యాప్‌లో వివరాలు నమోదు చేసి, ఆర్డర్ చేస్తే.. ఇంటి దగ్గరికే లిక్కర్ సరఫరా చేస్తారు. ఎంచక్కా లాక్‌డౌన్‌లో ఇంట్లోనే ఉంటూ.. ఆన్‌లైన్‌లో మందు బుక్ చేసుకుంటూ.. కావలసిన సరుకు ఇంటికే తెప్పించుకుంటూ.. మందేస్తూ.. చిందేస్తూ.. ఇంట్లోనే మజా చేసే యొచ్చు అంటున్నారు. ఐడియా భలే బాగుంది కదూ. అందుకే, లాక్‌డౌన్ ఉన్నా.. లేకున్నా.. ఆన్‌లైన్ లిక్కర్ డెలివరీని కొనసాగించాలని అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఆన్‌లైన్‌లో లిక్కర్ డెలివరీ సౌకర్యం ఎప్పుడు వస్తుందోనని ఆశగా ఎదురుచూస్తున్నారు మందుబాబులు...



## భార్య పీక కోసి.. రక్తం పూసుకొని.. శవంతో సెల్ఫీ..

కడప, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:చూడ ముచ్చటైన జంట. హరి వెడ్స్ మంజుల. పెళ్లి సమయంలో ఆ జంటను చూసి అంతా భలే ఉన్నారే అని సంబర పడ్డారు. ఆ నవ దంపతులు సైతం ఆనందంగా తమ దాంపత్య జీవితాన్ని స్టార్ట్ చేశారు. మొత్తం ఏడు నెలల దాంపత్య జీవితం. త్రీ మంత్స్ హ్యాపీ. దెన్ స్టార్టెడ్ ట్రబుల్స్. ఎవరి దిష్టి తగిలిందో ఏమో.. వారి కాపురంలో కల్లోలం మొదలైంది. హరిలో అనుమాన బీజం నాటుకుంది. అది మొక్కై.. మహా వృక్షమై.. అతన్ని నిలువెల్లా ఆక్రమించేసింది. ఇక అంతే, భార్యపై అనుమానంతో మొగుడు కాస్తా యముడిగా మారాడు. కడప జిల్లా బద్వేల్‌కు చెందిన హరి, తన భార్య మంజుల వేరే ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుందంటూ రగిలిపోయాడు. వాడెవడో తెలీదు. ఎవరితోనో ఫోన్లో మాట్లాడుతోందనే డౌట్. ఎవరితోనో ఛాటింగ్ చేస్తోందని సందేహం. నిజంగా ఆమెకు ఎవరితోనో సంబంధం ఉందనడానికి ఎలాంటి సాక్ష్యమూ లేదు. ఉన్నదల్లా.. అనుమానం ఒక్కటే. అదొక్కటి చాలదా? మనిషిని మృగంగా మార్చేయడానికి. హరి విషయంలోనూ అదే జరిగింది. అనుమానంతో.. భార్యపై అక్రమ సంబందం నెపం మోపి.. అమానుషంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ప్రతీ రోజూ భార్యకు టార్చరే. మొగుడు చేతిలో చిత్రహింసలే. ఇలా, కొన్ని నెలలుగా వారి ఇంట్లో గొడవలే గొడవలు. రోజూ మాదిరే శుక్రవారం రాత్రి కూడా ఆ భార్యాభర్తలు పెద్దగా గొడవపడ్డారు. కొంతసేపటికి నిద్ర పోయారు. తెల్లారేసరికి ఆమె శవమై పడుంది. భర్త చేతిలో ప్రాణాలు కోల్పోయింది. భార్యపై ఎప్పటి నుంచో అనుమానంతో కోపం పెంచుకున్న హరి.. ఆ రోజు తెల్లవారు జామున భార్యపై దారుణానికి పాల్పడ్డాడు. కాలయముడిగా మారాడు. గాఢనిద్రలో ఉన్న భార్యను కత్తితో పీకకోసి చంపేశాడు. తీవ్ర రక్తస్రావంతో మంజుల అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. భార్యను పీక కోసి చంపినా శాంతించలేదు ఆ శాడిస్టు మొగుడు. భార్య రక్తాన్ని ఒంటికి పూసుకొని ఉన్మాదిగా ప్రవర్తించాడు. రక్తపు మడుగులో పడున్న భార్య డెడ్‌బాడీతో సెల్ఫీ తీసుకుని.. పైశాచిక ఆనందం పొందాడు. వాడు మనిషా? మృగమా?విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని విచారణ చేపట్టారు. హత్యకు వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. హరిని అదుపులోకి తీసుకొని.. అతనిపై కేసు నమోదు చేశారు. హరిని కఠినంగా శిక్షించాలని మంజుల కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## మహారాష్ట్రలో 51 లక్షలు దాటిన కరోనా కేసులు



ముంబై,మే 09, ప్రజాపాలన ప్రతినిధి:మహారాష్ట్రలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 51 లక్షలు దాటింది. అయితే కొత్త కేసులు, మరణాల నమోదు ఆదివారం కాస్త తగ్గింది. గత కొన్ని రోజులుగా నిత్యం 50 వేలకుపైగా కరోనా కేసులు, 800కుపైగా మరణాలు రికార్డవుతున్నాయి. అయితే శనివారం నుంచి ఆదివారం వరకు కొత్తగా 48,401 కరోనా కేసులు, 572 మరణాలు నమోదయ్యాయి. దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 51,01,737కు, మొత్తం మరణాల సంఖ్య 75,849కు పెరిగింది.మరోవైపు గత 24 గంటల్లో 60,226 మంది కరోనా రోగులు కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. దీంతో కరోనా నుంచి కోలుకున్న వారి మొత్తం సంఖ్య 44,07,818కు చేరినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,15,783 యాక్టివ్ కరోనా కేసులు ఉన్నట్లు పేర్కొంది. కాగా దేశవ్యాప్తంగా కరోనా కేసులు, మరణాల్లో మహారాష్ట్ర తొలి స్థానంలో కొనసాగుతున్నది.

# మోడీ భజన ఎందుకో తెలుసులే! జగన్ కు జేఎంఎం కౌంటర్


CREDITS : ANI/PTI

న్యూఢిల్లీ, మే 09, ప్రజాపాలన ప్రతినిధి:కొవిడ్ కట్టడి అంశంలో ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ వివాదం మరింత ముదురుతోంది. ప్రధాని మోడీకి సపోర్ట్ చేస్తూ.. స్వయంగా మరో రాష్ట్ర సీఎంకు కౌంటర్ ఇస్తూ.. జగన్ ట్వీట్ చేయడం జాతీయ స్థాయిలో రచ్చగా మారింది. తమ నేతను కౌంటరిస్తూ జగన్ చేసిన ట్వీట్ కు హేమంత్ సోరేన్ పార్టీ ఝార?ండ్ ముక్తి మోర్చా ఘాటుగానే స్పందించింది. మీ నిస్సహాయత గురించి దేశం మొత్తం తెలుసంటూ జగన్‌కు చురకలంటించింది. అంతేకాదు మేము కూడా నిన్ను అభిమానించి, గౌరవిస్తున్నామని, మీరు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నామని వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో శనివారం ట్వీట్ చేసింది. "మీ నిస్సహాయత గురించి దేశం మొత్తం తెలుసు వైఎస్ జగన్.. అవును, మేమంతా నిన్ను ప్రేమిస్తున్నాం.. గౌరవిస్తాం.. మీరు ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చింది. ట్వీట్‌కు జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదాపడిన న్యూస్‌ను ట్యాగ్ చేసింది జేఎంఎం. శుక్రవారం పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోడీ కొవిడ్ పై మాట్లాడారు. ప్రధాని ఫోన్ సంభాషణ తర్వాత హేమంత్ సోరెన్ 'గౌరవనీయ ప్రధానమంత్రి ఫోన్ చేశారు. కేవలం ఆయన మనసులోని మాట మాత్రమే చెప్పారు. దానికి బదులు పనికొచ్చే మాటలు చెప్పి, పనికొచ్చే మాటలు వింటే బాగుండేది" అని ట్వీట్ చేశారు. హేమంత్ ట్వీట్‌ను ఆక్షేపిస్తూ ఏపీ సీఎం జగన్ ట్వీట్ చేశారు. ప్రధానిపై ఝార?ండ్ సీఎం సోరేన్ చేసిన విమర్శలను ఖండించారు. సోరేన్ వ్యాఖ్యలపై దేశంలో మరే ఏ ముఖ్యమంత్రి ఖండించలేదు. బీజేపీ ముఖ్యమంత్రులు, నేతలు కూడా కౌంటర్ ఇవ్వలేదు. ఏపీ సీఎం జగన్ మాత్రమే స్పందించారు. ప్రధాని మోడీకి.. జగన్ మద్దతు తెలపడంతో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. జగన్ పై సీబీఐ, ఈడీ కేసులున్నాయి. గతంలో ఆయన జైలుకు వెళ్లారు. ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు జగన్. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ కూడా మొదలైంది. దీంతో ఏ క్షణాన్నైనా బెయిల్ రద్దై జగన్ తిరిగి జైలుకు వెళ్లక తప్పదనే ప్రచారం జరుగుతోంది. ఇంత క్లిష్ట పరిస్థితుల్లో కేంద్రం మద్దతు ఉంటేనే జగన్ కు రాజకీయ మనుగడ సాధ్యం. అందుకే మోడీకి మోకరిల్లుతూ అడక్కుండానే జగన్ ట్విట్టర్ లో మద్దతు ఇచ్చి కేంద్రాన్ని మచ్చిక చేసుకుంటున్నారనే చర్చ జాతీయ స్థాయిలో జరుగుతోంది. సీబీఐ కేసుల నుంచి బయటపడేందుకే జగన్.. అడగకపోయినా, బీజేపీ నేతల కంటే స్పీడుగా, దూకుడుగా ప్రధాని మోడీకి అండగా నిలిచారని అంటున్నారు.దేశంలో కరోనా కల్లోలానికి కారణమంటూ అంతర్జాతీయ మీడియా మోడీని టార్గెట్ చేసింది. నిపుణులు హెచ్చరిస్తున్నా.. సెకండ్ వేవ్‌పై చేతులెత్తేశారంటూ ఏకిపారేస్తోంది. వ్యాక్సిన్ కొరతకు, ఆక్సిజన్ లోటుకు ఆయన చేతగాని తనమే కారణమంటూ కథనాలు వస్తున్నాయి. జనమంతా కరోనా దోషిగా నరేంద్ర మోడీపై దుమ్మెత్తిపోస్తుంటే.. ఏపీ సీఎం జగన్ మాత్రం ఆయన్ను ఏమీ అనొద్దంటూ వెనకేసుకు వచ్చారు. దీంతో జగన్ ట్వీట్‌పై నెటిజన్లు కూడా చరకలంటిస్తున్నారు. కరోనా ఇంత విపత్తు సమయంలోనూ ఎందుకీ మోడీ భజన అంటూ కామెంట్లు చేస్తున్నారు. వైఎస్ఆర్సీపీ అభిమానులు కూడా జగన్ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు.

# బిసి నోట్‌బుక్

# సమ్రాట్ అశోక్ నుండి ఆధునిక సమాజందాకా...



ఉ.28. వేములవాడ, ధర్మపురి, సమక్క సారక్క జాతర, యాదాద్రి, భద్రాచలం, అలంపూర్, కాశీ వంటి ప్రాంతాలకు, పుణ్యక్షేత్రాలకు సుదీర్ఘ కాలినడక ప్రయాణంలో పెద్దలు ముందుకు నడుస్తారు. ఏ చెట్టుకిందో వంటలు చేసుకొని కాస్త విశ్రాంతి తీసుకొని మళ్లీ నడక సాగిస్తారు. అలాంటివారికోసమే చక్రవర్తి సమ్రాట్ అశోకుడు కాలం నుండి నీడ కోసం దారివెంట చెట్లను నాటించారు. బావులను తవ్వించాడు. సత్రాలను కట్టించాడు. నేటికీ కట్టిస్తూనే ఉన్నారు. ఈ కాలినడక సుదీర్ఘ ప్రయాణంలో పిల్లలు అలసిపోయేవారు. వెనకబడిపోయే వారు. పెద్దలు నడక ఆపి వారికోసం ఎదురుచూసేవారు. వారు వచ్చిన తర్వాత, వారి అలసట తీరేదాక, వారి ఆకలి తీర్చి, బుజ్జగించి తిరిగి నడవాలని కోరేవారు. పిల్లలకు శక్తి చాలక, అలసిపోయినప్పుడు, నిద్రపోతున్నప్పుడు పెద్దలు తల్లులు, తండ్రులు, తాతలు ఆప్యాయంగా పిల్లలను భుజాలమీద ఎక్కించుకొని మోసేవారు.

ఉ.29. పిల్లలను అలా కుటుంబ పెద్దలు తల్లులు, తండ్రులు, తాతలు, మామయ్యలు తమతోపాటు తీసుకొని వెళ్ళేవారు. ఎన్నడూ పిల్లలను వదిలేసి వెళ్ళేవారు కాదు. జంతువులు, వరదలు, పాములు, తేళ్ళు, క్రూరమృగాలు ఎన్ని ఎదురైనా పిల్లలను పొదువుకొని కాపాడుకునేవారు. మంచినీళ్ళు, ఆహారం వారికి ముందు అందించి, వారి ఆనందంలో తమను తాము చూసుకొని తృప్తిపడేవారు. ప్రభుత్వం, భిన్న సామాజిక వర్గాలు ఇలా ఒకే కుటుంబం పిల్లలుగా పరోపకారంలో, ఎదుటివారి ఆనందంలో తమను తాము చూసుకొని తృప్తిపడితే ఆ సమాజం మహోన్నతమైనది. భారత రాజ్యాంగం మౌలిక లక్ష్యాల్లో ఇది ఒకటి.

రాజ్యాంగంలోని మూడవ, నాలుగవ భాగాల ప్రాధాన్యత

ఉ.30. భారత రాజ్యాంగంలో అతి ముఖ్యమైనవి మూడవ, నాల్గవ భాగాలు. మూడవ భాగం పౌరుల ప్రాథమిక హక్కుల గురించి, నాల్గవ భాగం ప్రభుత్వాలు సాధించాల్సిన లక్ష్యాలను, ఆదేశిక సూత్రాలను వివరిస్తాయి. మూడవ భాగం రాజ్యానికి హృదయం వంటిది. అవి అమలు పరచడానికి పౌరులకు లభించే వివిధ రాజ్యాంగపరిష్కారాలను వివరించడం జరిగింది.

ఆదేశిక సూత్రాలతో సంక్షేమ రాజ్యం

ఉ.31. ఆదేశిక సూత్రాలను సక్రమంగా అమలు చేయగలిగితే భారతదేశం సంక్షేమ రాజ్యం అవుతుంది. భారత రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉండాల్సిన శాసనిక, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల సంబంధాలను, కొత్త రాష్ట్రాల ఏర్పాటు గురించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా, బాలల గురించి, పౌరుల గురించి, వారి అభివృద్ధి, సంక్షేమం, సమాన అవకాశాలను అందుకోవడం కోసం చేయాల్సిన కృషి గురించి ఆర్టికల్స్‌లో పొందుపరిచి, ఎప్పటికప్పుడు అదనంగా చేరుస్తూ రావడం జరిగింది.

రాజ్యాంగం గురించి పౌరులకు అవగాహణ కలిగించడం

ఉ.32. రాజ్యాంగం గురించి ప్రతి పౌరునికి, విద్యావంతునికి, ఉద్యమకారులకు, కార్యకర్తలకు, నాయకులకు, అవగాహన ఉండడం ఎంతో అవసరం. తద్వారా పరిష్కార మార్గాలతోపాటు, ఆయా వర్గాల అభివృద్ధి సంక్షేమాలను, రాజకీయ అధికారాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, అందులో భాగస్వామ్యం, ప్రాతినిధ్యం పొందే క్రమాన్ని అర్థం చేసుకొని, అందుకొని శాంతియుతంగా అభివృద్ధి పథంతో ముందుకు సాగడానికి ఉపయోగపడుతుంది. శాసన వ్యవస్థ, పరిపాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థలతోపాటు ఎప్పటికప్పుడు ముందుకు వచ్చే వైజ్ఞానిక ఆవిష్కరణలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, ఒక సమన్వయంతో ముందుకు సాగినప్పుడు ఏ దేశమైనా సంక్షేమ రాజ్యంగా ఆవిర్భవిస్తుంది. ఈ నాలుగింటి మధ్యగల సమన్వయం, సంబంధాలు, కర్తవ్యాల పంపిణీ, ఆ రాజ్య, దేశ స్వభావాన్ని తెలుపుతుంది. వీటిని నిర్వచించి సూత్రాలుగా పొందుపరిచేదే రాజ్యాంగం. కేంద్రంలో, రాష్ట్రంలో పాలనా వ్యవస్థ చట్టసభలకు జవాబుదారిగా ఉండాలి. న్యాయ వ్యవస్థ ప్రజలకు, రాజ్యాంగంలోని హక్కులకు జవాబుదారిగా ఉండాలి.

అధ్యయన, ఆచరణల సారాంశం:

ఉ.33. ఈ 'బీసీ నోట్‌బుక్' బి.సి. కమిషన్ ఛైర్మన్‌గా చేసిన అధ్యయనం నుండి ఆవిర్భవించిన రచన. గతంలో అనేక కథలు, నవలలు, వ్యాసాలు, అలంకార శాస్త్రాలు, తాత్విక గ్రంథాలు వెలువరించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా 'సామాజిక న్యాయం', 'స్వాతంత్ర్యానంతరం తాత్విక సామాజిక పరిణామాలు', 'బహుజనతత్వం', 'బీసీలు ఏం చేయాలి', 'రాజ్యం ప్రజలు', 'జ్ఞానం పుట్టుక', 'భౌతికవాదం', 'బీసీలకు రాజకీయ అధికారం', 'భారతీయ సమాజం – నేటి రాజకీయ సామాజిక పరిణామాలు', 'తెలంగాణ సామాజిక చరిత్ర, సంస్కృతి ఉద్యమాలు', 'కొత్త చరిత్ర', 'బంగారు తెలంగాణ', 'ప్రేమంటే ఏమిటి?', 'సమగ్ర వ్యక్తిత్వ వికాసం', 'లీడర్‌షిప్', 'జీవితం అంటే ఏమిటి' మొదలైన తాత్విక సామాజిక రచనలు చేసిన. క్రమంలో వెలువడుతున్న ఈ రచనలో అనేక సామాజిక ఉద్యమాల అనుభవాలు, అధ్యయనాలు, తాత్విక భూమికలు, రాజ్యాంగ లక్ష్యాల అమలులో, సామాజిక వర్గాల అభివృద్ధిలో సాఫల్య వైఫల్యాలు, ప్రస్తుత కర్తవ్యాలు, బీసీల ఆకాంక్షలు ఒకచోట చేర్చడం జరిగింది. ఇది న్యాయశాస్త్ర పరమైన రచనగా కాకుండా, సామాజిక శాస్త్రాల పద్ధతిలో సులభంగా అర్థమయ్యే ఒక వ్యాసంలా ప్రసంగంలా రాసే ప్రయత్నం చేశాను.

ఇండియా ప్రభుత్వ చట్టం – 1935 యొక్క ప్రాధాన్యత

ఉ.34. భారత రాజ్యాంగంలో ఇండియా ప్రభుత్వ చట్టం 1935లోని అనేక అంశాలు యధాతథంగా చేర్చబడ్డాయి. దాంతో పాటు రాజ్యాంగ రూపకర్తలు ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను అధ్యయనం చేసి, వాటిలోని లోపాలను, కాలం తీరిన అంశాలను వదిలివేసి దేశీయ పరిస్థితులకు అవసరమైనవి, అత్యుత్తమమైనవి భారత రాజ్యాంగంలో చేర్చారు. అమెరికా రాజ్యాంగంవలె ప్రాథమిక హక్కులు, ఐర్లాండ్ రాజ్యాంగం అనుసరించి ఆదేశిక సూత్రాలు, జర్మన్ రిపబ్లిక్, ఇండియా ప్రభుత్వ చట్టం 1935ను అనుసరించి ఎమర్జెన్సీ విధివిధానాలు, బ్రిటీష్ చట్టాలను అనుసరించి పార్లమెంట్ నమూనా ప్రభుత్వం, దేశంలోని అనేక రాజ్యాలు, ప్రాంతాలు, భిన్న భాషలు, సంస్కృతి, భిన్న చారిత్రక పరిణామాలు అనుసరించి, సుదీర్ఘ రాజ్యాంగం, ప్రతి అంశం పట్ల నిర్దిష్ట ఆర్టికల్స్, విభాగాలు, అనేక చర్చలు సమన్వయంతో చేర్చడం జరిగింది. మూడవ విభాగంలోని ప్రాథమిక హక్కులు, నాల్గవ విభాగంలోని ఆదేశిక సూత్రాలు పరస్పర సంబంధంలో సమన్వయం సాధించాలి. కొందరు న్యాయమూర్తులు 1971 దాకా ప్రాథమిక హక్కులు ముఖ్యమని భావించారు.

ఆదేశిక సూత్రాలు – ప్రాథమిక హక్కులు; ఏది ముఖ్యం

ఉ.35. ఆదేశిక సూత్రాలు – ప్రాథమిక హక్కులకు మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు ఏది ముఖ్యం? ఆదేశిక సూత్రాలు సార్వజనీనమైనవి. ప్రజలందరికి సంబంధించినవి. ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకు సంఘర్షణ ఏర్పడినప్పుడు ప్రాథమిక హక్కులు వ్యక్తిగతమైనవిగా భావించవచ్చు. అనగా అందరి కోసం ఆదేశిక సూత్రాలు. అందుకు లోబడి ప్రాథమిక హక్కులు వ్యక్తులకు, పౌరులకు కొనసాగుతుంటాయి. ఈ అవగాహనతో ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు పొందుపరచడం జరిగింది. న్యాయస్థానాలు, ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇస్తూ ఆదేశిక సూత్రాలను అమలు జరపడంలో భాగంగా వచ్చిన చట్టాలను కొట్టివేస్తూ వచ్చాయి. దాంతో 25వ, 45వ రాజ్యాంగ సవరణలు చేయాల్సి వచ్చింది.

ప్రాథమిక హక్కుల కన్నా ఆదేశిక సూత్రాలు ముఖ్యం

1971లో చేసిన 25వ రాజ్యాంగ సవరణ, 1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ తర్వాత ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులకంటే ముఖ్యమైనవని భావించడం జరుగుతున్నది. ఆదేశిక సూత్రాల అమలు కోసం కొన్ని సామాజిక వర్గాలకు ప్రత్యేక అవకాశాలు, రక్షణలు, రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ, నైపుణ్యాల శిక్షణా రంగాల్లో చేసే చట్టాలకు, జీవోలకు వ్యతిరేకంగా తమ ప్రాథమిక హక్కులకు భంగమని కోర్టులకు వెళ్ళినప్పుడు కోర్టులు 1971 దాకా ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇచ్చి, ఆధిపత్య సామాజిక వర్గాల పక్షపాతం వహించాయి. 1951లో చెంపకం దొరై రాజన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వేసిన కేసులో హైకోర్టు రిజర్వేషన్లను కొట్టివేయడం జరిగింది. దాంతో పెద్ద ఎత్తున పెరియార్ రామస్వామి నాయకర్ నాయకత్వంలో ఉద్యమం సాగింది. నెహ్రూ ప్రభుత్వం కోర్టు తీర్పుకు కంగు తిని మొదటి రాజ్యాంగ సవరణతో రాజ్యాంగంలోని అనేక ఆర్టికల్స్‌కు సవరణలు చేయడం జరిగింది. అలా ప్రాథమిక హక్కులకన్నా ఆదేశిక సూత్రాలు ప్రధానమైనవని, సామాజిక న్యాయానికి లోబడి ప్రాథమిక హక్కులు ఉంటాయని స్పష్టం చేయడం జరిగింది. ఆ తర్వాత స్పష్టంగా 25, 42 రాజ్యాంగ సవరణలతో మరింత ప్రత్యక్షంగా స్పష్టీకరించడం జరిగింది.

రాజ్యాంగ సవరణలతో ప్రజా ఉద్యమాలతో కాస్త తల వంచిన కోర్టులు

రాజ్యాంగ సవరణలతో, ప్రజల ఉద్యమాలతో కోర్టులు కాస్త మారుతూ వచ్చాయి. ఆదేశిక సూత్రాల లక్ష్యాల్లో భాగంగా సామాజిక న్యాయం కోసం చేసే చట్టాలు, రక్షణలు, రిజర్వేషన్లు, ప్రత్యేక అవకాశాలు ప్రాథమిక హక్కుల పేరిట నిరాకరించడం సామాజిక అభివృద్ధిని నిరోధించడమే. తద్వారా ప్రాతినిధ్యం, భాగస్వామ్యం, జనాభా దామాషా వాటా నిరోధించబడి దేశం, ఆయా ప్రాంతాలు, ఆయా నియోజకవర్గాలు, ఆయా రాష్ట్రాలు, దేశం, ఆయాసామాజికవర్గాలుఎంతో నష్టపోయాయి. ఎంతో వెనుకబడి పోయారు. **(తరువాయి భాగం రేపటి సంచికలో..)**

## వాసన సామర్థ్యం తగ్గితే డెమెన్షియా!

వాసన సామర్థ్యం తగ్గడానికీ, డెమెన్షియా(చిత్త వైకల్యం)కు సంబంధం ఉంది అంటున్నారు అధ్యయనకారులు. మామూలుగా ఎలాంటి వాసననైనా మన ముక్కు తేలికగానే గుర్తించగలుగుతుంది. అయితే వయస్సు వస్తున్న కొద్దీ కొంతమందిలో ఈ వాసన సామర్థ్యం తగ్గిపోతుంది. ఇలాంటి వారిలోనే డెమెన్షియా తలెత్తే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ విషయంలో స్త్రీ పురుష బేధం ఏమీ ఉండదని అంటున్నారు. ఏవరైనా, ఏ వయస్సులో ఉన్న వారైనా వాసన సామర్థ్యాన్ని కోల్పోతుంటే వారు డెమెన్షియాకు దగ్గరవుతున్నట్టు గమనించాలని వారు చెబుతున్నారు. వీరిలో విషయగ్రహణ శక్తి సాధారణంగా ఉన్నా డెమెన్షియా ముప్పు తప్పకపోవచ్చని వారు స్పష్టం చేస్తున్నారు. వాసన సామర్థ్యం తగ్గిపోతున్నట్టు గుర్తించినట్టయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు సూచిస్తున్నారు.

## పచ్చిగానా? ఉడికించా?

ఎక్కువ మంది దృష్టి ఎంత సేపూ ఖరీదైన పండ్ల మీదికే వెళుతుంది. అంతే తప్ప చాలా చవకగా లభించే టొమాటొల వంటి వాటి మీదికి వెళ్లదు. నిజానికి ఏ పండుకూ తీసిపోని విటమిన్లు, లవణాలు టొమాటొలో సమృద్ధిగా ఉన్నాయి. వాటి గురించి ఎంతో కొంత తెలిసిన వాళ్లు ఇటీవలి కాలంలో టమేటాలను విరివిగానే వాడుతున్నారు. కాకపోతే, టొమాటొలను ఉడికించి తినాలా? పచ్చిగా తినాలా? అన్న సందేహం ఇప్పటికీ చాలా మందినే వెంటాడుతోంది. టొమాటొలను ఉడికించినప్పుడు వాటిలోని ఆరోగ్యకారకమైన లైకోపిన్ అనే యాంటీఆక్సిడెంట్ రెట్టింపు అవుతుందనేది వాస్తవమే. అలా తయారుచేసిన టమేటా సూప్ అతిత్వర గా శక్తినిస్తుందనేది కూడా చాలా మందికి తెలిసిందే. అందుకే బాగా అనారోగ్యానికి గురైన వారికి గానీ, లేదా శరీర శ్రమ వల్ల బాగా అలసిపోయిన వారికి టొమాటొ సూప్ ఇవ్వడం పరిపాటిగా ఉంటోంది. కాకపోతే , ఉడికించడం వల్ల టొమాటొల్లోని విటమిన్ – సి, ఇంకా కొన్ని ఇతర పోషకాలు నశించిపోతాయి. ఈ కోణంలోంచి చూస్తే ఉడికించడం వల్ల కలిగే నష్టం కూడా ఉంది. అందువల్ల ఈ రెండు రకాలా పోషకాలు శరీరానికి పరాఆప్తి స్థాయిలో అందాలంటే రెండు పద్ధతులనూ అనుసరించాలి. అంటే, ఒకసారి ఉడికించి, మరోసారి పచ్చిగా అంటే సలాడ్స్‌లో భాగంగా కూడా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల రెండు ప్రయోజనాలూ నెరవేరతాయి.

## జ్ఞాపకశక్తికి 'ఆలివ్' నూనె

వయసు పెరిగే కొద్దీ శరీరంలోని వివిధ భాగాలు క్షీణించడం సహజ పరిణామమే. అయితే, ఆ పరిణామాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించడం ఎవరి వల్లా కాదు. కాకపోతే ఆ క్షీణించే వేగాన్ని బాగా తగ్గించే అవకాశాలు మాత్రం ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన కొన్నింటి ఆధారంగా ఆ నియంత్రణ సాధించవచ్చు. మెదడు కణాల క్షీణతా వేగాన్ని తగ్గించే శక్తి, ఆలివ్ నూనెలో పుష్కలంగా ఉంది. నూనె అనగానే కొవ్వు, కొలెస్ట్రాల్ పెరిగిపోతాయంటూ, చాలా మంది వాటికి దూరంగా ఉండాలనుకుంటారు. ఒకవేళ ఆ కారణంగా ఎవరైనా వంటల్లో నూనె వాడకాన్ని బాగా తగ్గించివేస్తే, నరాలన్నీ పెళుసుబారిపోయే ప్రమాదం ఉంది. ఆ క్రమంలో కేంద్ర నాడీ వ్యవస్థ అంటే మెదడు కూడా క్షీణిస్తుంది. ఇతర నూనెల మాట ఎలా ఉన్నా, ఈ క్షీణతా వేగాన్ని తగ్గించడం మాత్రం ఆలివ్‌నూనెతో సాధ్యమవుతుంది. ఎందుకంటే మెదడు ఆరోగ్యంగా ఉండడానికి దాదాపు 60 శాతం ఆరోగ్యవంతమైన ఫ్యాట్స్ అవసరం. ఇవి ఆలివ్ నూనెలో సమృద్ధిగా ఉన్నాయి. గింజధాన్యాలు, అవకాడో, నువ్వులనూనెలోనూ ఈ ఫ్యాట్స్ ఉన్నాయి, కాకపోతే ఆలివ్ నూనెలోని ఫ్యాట్స్‌కు కణజాలాల్లోకి వెళ్లే శక్తి చాలా ఎక్కవ. ఈ ఫ్యాట్స్‌కి మెదడు కణాల మెంబ్రేన్ దెబ్బ తినకుండా నిలబెట్టే శక్తి ఉంది. ప్రత్యేకించి, వార్థక్యం కారణంగా మెదడు కణాలు క్షీణించి, జ్ఞాపకశక్తి దెబ్బతినే పరిస్థితి నుంచి ఈ ఫ్యాట్ప్ బాగా రక్షిస్తాయి. ఇటీవల విడుదల అయిన 'టాక్సికాలజీ అండ్ అప్లైడ్ ఫార్మకాలజీ' అనే జర్నల్‌లో ఈ విషయాలు తెలిపే ఒక వ్యాసం ప్రచురితమైంది,. మెదడులోని న్యూరాన్లను దెబ్బ తీయడం ద్వారా అల్జీమర్ వ్యాధి కారకమయ్యే హానికారక ప్రొటీన్‌ల నుంచి ఆలివ్‌నూనెలోని ఆలియోకాంథల్ అనే మూలకం కాపాడుతుందని ఆ జర్నల్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.

# మానసిక సుడిగుండం



ఆత్మహత్య పిరికిపంద చర్య అంటారు. కానీ అందుకు ఎంతో ధైర్యం, తెగింపు కావాలి. అయితే, అంతటి తీవ్రమైన మానసిక స్థితిలోకి నెట్టగలిగే ఒకే ఒక ఉద్వేగ దశ... 'డిప్రెషన్'! ఇది మెదడులో పుడుతుందా? మనసులో పుడుతుందా? దీన్నుంచి తప్పించుకునేదెలా? తెలుసుకుందాం! డిప్రెషన్... ఓ సుడిగుండం లాంటిది. దీనికి ఆడామగా, చిన్నా పెద్దా, పేద గొప్పా తేడా లేదు. ఎప్పుడైనా, ఎవర్నైనా, ఎంతటివారినైనా తనలోకి లాక్కునే శక్తి దీనికుంటుంది. దేశవ్యాప్తంగా దాదాపు 5% మంది డిప్రెషన్ బాధితులు ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. నిజానికి ప్రతి ఒక్కరం ఏదో ఒక సందర్భంలో మానసిక కుంగుబాటుకు గురవుతూ ఉంటాం. అయితే పడి లేచినట్టే, దాన్నుంచి బయటకొచ్చేస్తూ ఉంటాం. కానీ కొన్నిసార్లు అది అసాధ్యమవుతుంది. తీవ్రమైన మానసిక కుంగుబాటు డిప్రెషన్ అనీ, దానికి చికిత్స ఉందనే అవగాహన కూడా కొందరికి ఉండదు. ఇది ఒక పార్శ్వం మాత్రమే! మరోవైపు చికిత్స వరకూ వెళ్లినా, దాన్నీ సక్రమంగా కొనసాగించకుండా ఆత్మహత్యతో జీవితాల్ని అంతం చేసుకునే వాళ్లూ ఉన్నారు.

డిప్రెషన్ పెరగడానికి కారణాలున్నాయి

ఈ మధ్య కాలంలో డిప్రెషన్ రుగ్మత పెరగడానికి ఎన్నో కారణాలున్నాయి. ఉరుకులుపరుగులెత్తే జీవితాలు, ఒత్తిడితో కూడిన జీవనశైలి, ఉమ్మడి కుటుంబాలు కరువవడం, అనుబంధాలు బలహీనపడడం, అక్రమ సంబంధాలు, బాధ్యతలు, పోటీతత్వం పెరగడం... ఇలా చెప్పుకుంటూపోతే మనిషిని ఒంటరితనం, కుంగుబాటు, నిరాశానిస్పృహల్లోకి నెట్టేసే అంశాలు బోలెడన్ని. మాట్లాడుకోవడానికి, బాధలు పంచుకోవడానికి మనుషులు కరువవడం, సెల్‌ఫోన్లు, కంప్యూటర్ల వాడకం పెరిగి, ముఖాముఖి సంభాషణలు తగ్గిపోవడం వల్ల కుంగదీసే అంశాలను లోలోపలే దాచుకునే తత్వాలు పెరిగిపోతున్నాయి. స్వీయ స్వేచ్ఛ, ఇండివిడ్యువాలిటీలతో ఆవహించే అహం కూడా బాధల్ని వెల్లడించడానికి అడ్డంకిగా మారుతోంది. వీటిన్నిటి వల్ల ఒక సమస్య ఎదురైనప్పుడు, విశ్లేషించి సానుకూలంగా పరిష్కరించుకునే మెలకువలు తక్కువైపోతున్నాయి. దాంతో డిప్రెషన్‌కు గురవడం, అందుకు చికిత్స తీసుకోకపోవడం, అది తీవ్రమై ఆత్మహత్యకు ప్రయత్నించడం చేస్తూ ఉంటారు.

వ్యక్తిత్వాన్నిబట్టి డిప్రెషన్

ఏ ఇద్దరి వ్యక్తిత్వాలూ ఒకేలా ఉండవు. అలాగే డిప్రెషన్‌కు స్పందించే తీరు కూడా ఏ ఇద్దర్లో ఒకేలా ఉండదు. కొందరు ఎంతటి సమస్యనైనా స్థితప్రజ్ఞత కోల్పోకుండా పరిష్కరించుకోగలుగుతారు. ఇంకొందరు మానసిక కుంగుబాటుకు లోనైనా కూడా తిరిగి కోలుకోగలుగుతారు. మరికొందరు మాత్రం ఆత్మహత్యే పరిష్కారంగా ఎంచుకుంటారు. ఇలాంటి బలహీన మనస్తత్వం తల్లితండ్రుల పెంపకం, వారి నుంచి జన్యుపరంగా సంక్రమించిన లక్షణాలు, బాల్య అనుభవాల నుంచి రూపం పోసుకుంటుంది. వీటన్నిటి మూలంగా పెరిగి పెద్దయ్యాక ఒక భిన్నమైన వ్యక్తిత్వం, మనస్తత్వం రూపుదిద్దుకుంటుంది. యాంగ్జయిటీ, డిపెండెన్సీ, బార్డర్‌లైన్ పర్సనాలిటీ (స్వీయ గాయాలు చేసుకుని ఎదుగివారిని బెదిరించే తత్వం) కలిగిన వాళ్లు మిగతావారికంటే తేలికగా డిప్రెషన్‌కు గురవుతూ ఉంటారు. జీవితం ఏ చిన్న తొట్రుపాటుకు గురైనా నిరాశలో కూరుకుపోతూ ఉంటారు.

స్త్రీపురుషుల్లో...

సాధారణంగా మహిళలే ఎక్కువగా డిప్రెషన్‌కు లోనవుతూ ఉంటారని అనుకుంటాం! కానీ పురుషులూ అంతే సమానంగా మానసిక కుంగుబాటుకు గురవుతూ ఉంటారు. అయితే వీళ్లు మహిళల్లా బయటకు చెప్పుకోలేరు. కన్నీళ్లు పెట్టుకోలేరు. అలా బాధలను బయటపెట్టుకోవడం అవమానంగా భావిస్తూ ఉంటారు. దాంతో లోలోపలే సమస్య తీవ్రమై హఠాత్తుగా ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటారు. మహిళలు ఆత్మహత్యాప్రయత్నాలు ఎక్కువగా చేస్తే, పురుషులు ఆత్మహత్యలు ఎక్కువగా చేసుకుంటూ ఉంటారు. మహిళలు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడితే, పురుషులు పక్కా ప్రణాళికతో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉంటారు. ఇందుకు ఎంచుకునే మార్గాలన్నీ ఎక్కడో చదివినవీ, చూసినవే అయి ఉంటాయి. కొందరు తమకు అందుబాటులో, తమకు వీలున్న విధానాన్ని ఆత్మహత్యకు ఎంచుకుంటూ ఉంటారు.

మనకు మనమే గ్రహించాలి

డిప్రెషన్ ప్రధాన లక్షణం భవిష్యత్తు మీద ఆశ లోపించడం. ఒక ఖాళీతనం ఏర్పడడం. అసలు జీవితమే లేకపోతే సమస్యలే ఉండవుగా? అలాంటప్పుడు జీవితాన్నే అంతం చేసుకుంటే? అనే ఒక లాజికల్ థింకింగ్ మొదలవుతుంది. ఆ ఆలోచనే అంతిమంగా ఆత్మహత్యకు పురిగొల్పుతుంది. ఇంతదూరం రాకుండా ఉండాలంటే డిప్రెషన్‌ను మొదట్లోనే గ్రహించాలి.

అంతా మెదడులోనే!

మెదడులో కొన్ని న్యూరోకెమికల్స్ ఉంటాయి. వాటి పనితీరులో హెచ్చుతగ్గులు జరిగితే డిప్రెషన్ బారిన పడతాం! కాబట్టే వడ్డించిన విస్తరిలాంటి జీవితం కలిగి ఉండే సెలబ్రిటీలు కూడా అకారణంగా డిప్రెషన్‌కు గురవుతూ ఉంటారు. జన్యుపరంగా డిప్రెషన్‌కు గురయ్యే లక్షణాలున్న వ్యక్తుల్లో కూడా న్యూరోకెమికల్స్ తేలికగా హెచ్చుతగ్గులకు గురవుతూ ఉంటాయి. ఇలాంటివాళ్లు డిప్రెషన్ డిజార్డర్‌కు గురవుతారు. సమస్య గ్రహించి మందులతో చికిత్స చేస్తే తిరిగి తేలికగానే కోలుకుంటారు.

ఈ లక్షణాలు గమనించాలి

దేని మీదా ఆసక్తి లేకపోవడం

తిండి, నిద్ర, స్నానం, తయారవడం... లాంటి రోజువారీ పనులన్నీ క్రమం తప్పడం

హఠాత్తుగా మౌనంగా మారిపోవడం

ఒంటరిగా గడపడం


ఏడ్వడం, అకారణంగా కళ్లలో నీళు తిరుగుతూ ఉండడం

ఇష్టమైన పనులను కూడా చేయాలని అనిపించకపోవడం

నిస్సత్తువజి

ఈ లక్షణాలు రెండు వారాలకు మించి వేధిస్తూ ఉంటే డిప్రెషన్‌గా భావించి వెంటనే మానసిక వైద్యులను సంప్రతించాలి.


## వాసన ఎందుకు తెలియదు?



ప్రతి అవయవం దేనికది సక్రమంగా పనిచేస్తున్నప్పుడు ఏమీ తెలియదు గానీ, ఏదో ఒక అవయం అసలే పనిచేయకుండా పోయినప్పుడు మాత్రమే ఆ బాధేమిటో తెలుస్తుంది. అయితే స్పర్శ, రుచి తెలియకుండా పోయినట్లే, కొందరికి ఒక్కోసారి వాసన తెలియకుండా పోతుంది. దీనివల్ల వీళ్లకు పూలతోటలో ఉన్నా, ఎడారిలో ఉన్నా, తేడా అనిపించదు. కాకపోతే ఈ సమస్య మొదలైన ఎంతో కాలం దాకా చాలా మందికి తమకు ఆ జబ్బుఉన్నట్లే తెలియదు. ఈ లోపం వల్ల మునుముందు రాబోయే జబ్బుల గురించి ముందే తెలుసునే స్థితిని కోల్పోతారు. ఒక్కోసారి ఇదో పెద్ద ప్రమాదానికి దారి తీయవచ్చు. ఉదాహరణకు ఇంటి లోపల ఎక్కడైనా, నిప్పు అంటుకుని కాలి బూడిద అవుతున్నా వీళ్లకు తెలియదు.ామూలుగా అయితే వయసు పైబడిన వారిలోనే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఆ మాటకొస్తే వయసుతో ప్రమేయం లేకుండా కూడా కొందరిలో ఈ సమస్య తలెత్తుతుంది, మౌలికంగా మనకు వాసన తెలియడం అనేది ముక్కులోపలి పొర ఆరోగ్యం మీద, వాసనను గుర్తించే ఆల్ఫ్యాక్టరీ నరాలు సక్రమంగా పనిచేయడం మీద ఆధారపడి ఉంటుంది. వాటిల్లో ఎక్కడైనా కాస్త తేడా వస్తే వాసన తెలియకుండా పోతుంది, వాసన తెలియకుండా పోవడానికి ముక్కులో బొడిపెలు ఏర్పడటం, సైనస్ సమస్యలతో పాటు ఆయా రుతువుల్లో వచ్చే అలర్జీలు కూడా కారణం కావచ్చు, దీనికి తోడు వాసన తెలియకపోవడానికి కొందరిలో అల్జీమర్, పార్కిన్సన్ వంటి నరాల జబ్బులు కూడా కారణం కావచ్చు. అందుకే నాలుగు వారాల దాకా వాసన తెలియని పరిస్థితి ఏర్పడితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం చాలా అవసరం.


## అంధులు నాలుకతో చూడొచ్చు!

అంధులకు దారి చూపడంలో సాయపడేందుకు దృశ్యాన్ని విద్యుత్ సంకేతాలుగా మార్చే కొత్త పరికరాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారు. ఈ పరికరాన్ని నాలుకతో రుచిచూసి ఎదురుగా ఉన్న దృశ్యాన్ని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. బ్యాటరీతో పనిచేసే ఈ పరికరంలో కెమెరా అమర్చిన కళ్లజోడుతో పాటు మరో చిన్న పరికరం ఉంటుంది. బ్రెయిన్‌పోర్ట్ వి100 గా వ్యవహరిస్తున్న ఈ పరికరానికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఇటీవలే అనుమతిచ్చింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అంధులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంది. కళ్లజోడుకు అమర్చిన కెమెరా ఎదురుగా ఉన్న దృశ్యాలను రికార్డు చేసి బ్రెయిన్‌పోర్ట్‌కు పంపిస్తుంది. కెమెరా పంపిన దృశ్య తరంగాలను ఈ పరికరం విద్యుత్ సంకేతాల రూపంలోకి మార్చి మరో చిన్న పరికరానికి పంపిస్తుంది. ఈ బుల్లి పరికరంలోని ఎలక్ట్రోడ్లు విద్యుత్ సంకేతాలను నాలుకకు అందిస్తాయని శాస్త్రవేత్తలు వివరించారు. వైబ్రేషన్ల రూపంలో అందే సంకేతాల ద్వారా అంధులు తమ ఎదురుగా ఉన్న వస్తువులు, వాహనాలను సులభంగా గుర్తించవచ్చని చెప్పారు. అంతేకాదు ఆ వస్తువులు లేదా వాహనాలు కదులుతున్నాయా.. స్థిరంగా ఉన్నాయా అనేది తెలుసుకోవచ్చని వివరించారు. కాగా, ఏడాదిపాటు జరిపిన ప్రయోగంలో పాల్గొన్న వలంటీర్లలో 69 శాతం మంది ఈ ఓరల్ డివైజ్‌తో ఎలాంటి దుష్పరిణామాలు లేవని పేర్కొనగా.. ఒకరిద్దరిలో నాలుకపై మంట వంటి చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తినట్లు వివరించారు. త్వరలో దీన్ని మార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు బ్రెయిన్‌పోర్ట్ ఆవిష్కర్త వికాబ్ కంపెనీ వివరించింది.






# క్యాలీఫ్లవర్ లుక్.. తెల్లదొరలా దిగిన సంపూ సంపుడే!




హృదయకాలేయం- కొబ్బరిమట్ట లాంటి ఎరోటిక్ కామెడీ చిత్రాలతో టాలీవుడ్ లో సంచలనాలు సృష్టించిన సంపూర్ణేష్ బాబు వరుసగా ఒకదానివెంట ఒకటిగా సినిమాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవల క్రైసిస్ లో కొన్ని రిలీజ్ లు ఆలస్యమవుతున్నాయి కానీ ఈపాటికే అతడి నుంచి ఒకట్రెండు సినిమాలు రిలీజ్ కి రావాల్సి ఉంది.బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు ఈసారి మరో ప్రయోగంతో దూసుకొస్తున్నాడు. అతడి గెటప్ అసాధారణంగా ఉంటుందని తాజాగా రిలీజైన ఫస్ట్ లుక్ చెబుతోంది. నేడు సంపూ బర్త్ డే సందర్భంగా కెరీర్ ఐదో సినిమా క్యాలీఫ్లవం లుక్ లాంచ్ అయ్యింది. క్లాలీఫ్లవర్ కే తాతలా దిగాడు అతడు. గుర్రంపై సంపూ దూసుకొస్తున్న ఈ విజువల్ మైండ్ బ్లాక్ చేస్తోంది. గాంధీజీ స్వాతంత్ర్యం తెస్తే.. సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ నిర్మిస్తే.. భారతదేశ మహిళల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటడానికి ఇంగ్లండ్ నుంచి దిగాడు ఈ క్యాలీఫ్లవర్!!ఫస్ట్ లుక్ పోస్టర్ లో సంపూర్ణేష్ బాబు తెల్లదొర (ఆంగ్లేయుడి)గా పరిచయమయ్యారు. మొదటి బ్యాంగ్ వీడియోలో భారతీయ మహిళా స్వచ్ఛత గురించి ప్రపంచానికి తెలియజేసేందుకు ఇంగ్లాండ్ నుండి భారతదేశానికి వచ్చే వ్యక్తిగా అతడి అభినివేశం ఆకట్టుకుంది. ఇది పూర్తి కామెడీ ఎంటర్ టైనర్. ఆర్.కె.మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. గోపి కిరణ్ ఈ కథను రాయగా.. మధుసూధన క్రియేషన్స్ - రాధాకృష్ణ టాకీస్ బ్యానర్ లలో ఆశా జ్యోతి గోగినేని నిర్మిస్తున్నారు. శ్రీధర్ గూడూరు ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు.సంపూ సరసన వసంత కథానాయికగా నటిస్తున్నారు. పోసాని కృష్ణ మురళి- పృథ్వీ- నాగ మహేష్- గెటప్ శ్రీను- రోహిణి-కాదంబరి కిరణ్- కల్లు కృష్ణారావు తదితరులు తారాగణం. ప్రజ్వాల్ క్రిష్ సంగీతం అందిస్తుండగా.. ముజీర్ మాలిక్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఈ చిత్రం షూట్ ఇటీవల ప్రారంభమైంది.

## పుష్పలో రంగమ్మత్తను మించి..!



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప లో అనసూయ ఉందా లేదా.. ఉందా లేదా అనే సస్పెన్స్ కు తెర పడింది. అనసూయ పుష్ప సినిమా లో నటించబోతున్నట్లుగా వచ్చిన వార్తలపై చిత్ర యూనిట్ సభ్యులు స్పందించక పోవడంతో ఆమె లేదేమోనని అంతా భావించారు. ఆ విషయం గురించి చర్చ ఆగిపోయిన సమయంలో అనసూయ స్వయంగా పుష్ప క్లాప్ బోర్డును షేర్ చేసి తాను సుకుమార్ సినిమాలో మరోసారి కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా చెప్పకనే చెప్పింది. అనసూయ ఆ విషయం క్లారిటీ ఇచ్చినప్పటి నుండి ఆమె చేయబోతున్న పాత్ర గురించి మీడియా వర్గాల్లో తెగ చర్చ జరుగుతూనే ఉంది.సుకుమార్ గత చిత్రం రంగస్థలం లో రంగమ్మత్త పాత్ర ఇన్నాళ్లు అయినా కూడా గుర్తుండి పోయింది. రంగమ్మత్త పాత్రలో అనసూయ కనిపించిన తీరు.. ఆమె నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అప్పటి నుండి ఇప్పటి వరకు అనసూయ పలు సినిమాల్లో కనిపించింది. కాని ఆ రేంజ్ గుర్తింపు మాత్రం దక్కించుకోలేక పోయింది. రంగమ్మత్త పాత్ర తో అనసూయకు వచ్చిన గుర్తింపును మరపించేలా పుష్ప లో గిరిజన మహిళ పాత్ర ఉంటుందని అంటున్నాను. పాత్ర పేరు కూడా చాలా క్యాచీగా భలే ఉండే అన్నట్లుగా ఉంటుందని యూనిట్ సభ్యులు అంటున్నారు.జబర్దస్త్ యాంకర్ అనసూయ వరుసగా సినిమాలు చేస్తూ ఉన్నా కమర్షియల్ సక్సెస్ లు తెస్తున్నవి మాత్రం అంతంత మాత్రమే. ఇటీవలే ఆహా ద్వారా థ్యాంక్యూ బ్రదర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నిండు గర్భిణిగా ఆ సినిమాలో అనసూయ కనిపించింది. కాని ప్రేక్షకులు ముఖ్యంగా అనసూయ అభిమానులు మాత్రం సినిమాపై పెదవి విరిచారు. జబర్దస్త్ యాంకర్ రంగమ్మత్తను తాము ఇలా చూడాలని కోరుకోవడం లేదు అంటూ తేల్చి చెప్పారు. థ్యాంక్యూ బ్రదర్ ఫలితం నిరాశ పర్చినా పుష్ప లో రంగమ్మత్తను మించిన పాత్ర చేస్తున్నాను అంటూ అనసూయ సన్నిహితుల వద్ద అంటుందట. ఆగస్టులో పుష్ప ను విడుదల చేయాలని భావిస్తున్నారు. మరి కరోనా విడుదల సాఫీగా అయ్యేలా చేస్తుందా లేదా అనేది చూడాలి.

# చరణ్-శంకర్ ప్రాజెక్ట్ లో మరో పాన్ ఇండియా స్టార్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా మూవీ ఆర్ ఆర్ ఆర్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ తర్వాత చరణ్ రేంజు వేరే లెవల్ కి చేరనుంది. రాజమౌళి మగధీరతో 100 కోట్ల క్లబ్ లో చేరిన చరణ్ ఇప్పుడు అదే దర్శకుడితో మినిమంగా ఆర్.ఆర్.ఆర్ తో 500 కోట్ల క్లబ్ స్టార్ అవ్వడం ఖాయమని అంచనా. పరాజయాలు లేని దర్శకుడితో చరణ్ ప్రయత్నం అంచనాల్ని క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో చరణ్ తదుపరి ప్రాజెక్ట్ విషయంలో కూడా అంతే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.దేశం గర్వించదగ్గ దర్శకుడు శంకర్ తో చరణ్ ఓ సినిమా చేస్తున్నారు. ఈ వార్త ప్రచారంలోకి వచ్చిన నాటి నుంచే అంచనాలు పీక్స్ కు చేరుకున్నాయి. అదీ జక్కన్న ప్రాజెక్ట్ తర్వాత శంకర్ పేరు తెరపైకి రావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. శంకర్ చిత్రంలో చరణ్ ఎలా కనిపించనున్నాడు? చరణ్ క్యారెక్టర్ ని శంకర్ ఎలా డిజైన్ చేయబోతున్నాడు? ఎంచుకున్న పాయింట్ ఎలాంటిది? వంటి అంశాలు అభిమానుల్లో ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం టాలీవుడ్ సహా కోలీవుడ్ మీడియాలో ఇది హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో సినిమా గురించి ఓ ఆసక్తికర అప్డేట్ వెలుగులోకి వచ్చింది.ఇందులో ఓ కీలక పాత్రకు పాన్ ఇండియా స్టార్ సుదీప్ ను తీసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో సైతం సుదీప్ దీనిపై సానుకూలంగా స్పందించడం విశేషం. శంకర్- చరణ్ టీమ్ తో చర్చలు జరుపుతున్నట్లు తెలిపాడు. మరి ఈ చర్చలు గనుక సఫలమైతే శంకర్ -చరణ్ ద్వయానికి సుదీప్ బిగ్ అస్సెట్ అనే చెప్పాలి. తెలుగు- కన్నడ - హిందీ భాషల్లో సుదీప్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అతడు టాలీవుడ్ శాండల్వుడ్ లో క్రేజీ స్టార్ గా ఖ్యాతికెక్కాడు. ఇప్పటికే సైరా నరసింహారెడ్డి సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించిన సంగతి తెలిసిందే. చెర్రీ-శంకర్ మూవీలోనూ అతడి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# బన్నిపై చరణ్ కి ఎంత ప్రేమో తెలుసా?




పుష్ప చిత్రీకరణ సమయంలో అల్లు అర్జున్ కి కరోనా సోకిన సంగతి తెలిసిందే. కోవిడ్ పాజిటివ్ రాగానే గృహనిర్బంధంలోకి వెళ్లాడు. బన్నికి తేలికపాటి లక్షణాలు కనిపించాయి. చికిత్సతో వేగంగా కోలుకుంటున్నాడు. ఇటీవలే తన ఇంటి టెర్రాస్ పై నుంచి బన్ని అభిమానులనుద్దేశించి చేతులు ఊపుతూ కనిపించాడు. తాను ఆరోగ్యంగా ఉన్నానని సిగ్నల్ ఇచ్చాడు.తాజాగా అల్లు అర్జున్ కోలుకున్నారని తెలియగానే.. రామ్ చరణ్ తనకు హంపర్ .. హృదయపూర్వక నోట్ ని పంపారు. నీవు బాగా కోలుకున్నావని ఆశిస్తున్నాను. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడు కలుద్దాం. బోలెడంత ప్రేమతో అంటూ రామ్ చరణ్ తన ప్రేమాభిమానాన్ని వ్యక్తపరిచారు.అల్లు అర్జున్ స్వయంగా చరణ్ పంపిన హంపర్ స్నాప్ ను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసి చాలా ధన్యవాదాలు! స్వీట్ గెస్చర్ అంటూ బన్ని రిప్లయ్ ఇచ్చారు. ఆ ఇద్దరి మధ్యా సోదర ప్రేమ అభిమానుల్లో ఉల్లాసం పెంచుతోంది.

# నా ఫస్టు మూవీ ఎలా ఉంటుందంటే .. దగ్గుబాటి అభిరామ్!



దగ్గుబాటి ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన వెంకటేశ్ సుదీర్ఘ కాలంగా స్టార్ హీరోగా ఒక వెలుగు వెలుగుతున్నారు. ఇప్పటికీ ఆయన జోష్ తగ్గలేదు .. ఆయన సినిమాలకి వసూళ్లు తగ్గలేదు. అలా ఆయన ఒక వైపున దూసుకుపోతుండగానే రానా రంగంలోకి దిగాడు. విభిన్నమైన పాత్రలతో రానా తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉండగానే ఆయన తమ్ముడు అభిరామ్ హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఈ సినిమాకి తేజ దర్శకత్వం వహిస్తున్నాడు.తాజా ఇంటర్వ్యూలో అభిరామ్ మాట్లాడుతూ తన గురించిన విషయాలను షేర్ చేసుకున్నాడు. "మొదటి నుంచి కూడా నేను మా తాతగారితో కలిసి షూటింగ్ లొకేషన్స్ కి ఎక్కువగా వెళుతూ ఉండేవాడిని. అలా సినిమాలు .. షూటింగులు చూస్తూ పెరిగాను. దర్శకుడు తేజగారు కనిపించినప్పుడల్లా నేను హీరోను అయితే నా మొదటి సినిమా మీతోనే చేస్తాను అనేవాడిని. ఎందుకంటే ఆయన చాలామంది హీరోలను తెరకి పరిచయం చేశారు. కొత్త హీరోల నుంచి యాక్టింగ్ రాబట్టుకోవడం ఆయనకి బాగా తెలుసు.నా కోసమే ఆయన ఒక కథను రెడీ చేశారు .. ఆ కథ మా నాన్నగారితో పాటు మా అందరికీ నచ్చింది. ఇందులో లవ్ .. యాక్షన్ .. ఎమోషన్ .. కామెడీ .. ఇలా అన్నీ ఉంటాయి. అన్నివర్గాల ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రాసిన కథ. కోవిడ్ కారణంగా ఈ సినిమాకి సంబంధించిన పనులు ఆగిపోయాయి. ఆ తరువాత ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుంది. గతంలో నేను కాస్త దూకుడుగా ఉండేవాడిని .. ఇప్పుడు తగ్గించాను. మా తాతగారు కోరుకున్నట్టుగా .. మా నాన్నగారు ఆశించినట్టుగా ముందుకు వెళ్లాలని అనుకుంటున్నాను'' అని చెప్పుకొచ్చాడు.

# స్టార్ కిడ్ సరసన ఛాన్స్ కొట్టేసిన వింక్ బ్యూటీ



సౌత్ ప్రేక్షకులను మాత్రమే కాకుండా నార్త్ ప్రేక్షకులను కూడా తన ముద్దుగన్ను తో పేల్చేసిన వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ హీరోయిన్ గా బ్రేక్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. మలయాళంలో ఈమె చేసిన మొదటి సినిమా నిరాశ పర్చగా ఇతర భాషల్లో కూడా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. టాలీవుడ్ లో ఇప్పటికే ఈమె చెక్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పర్చగా మరో సినిమా ఇష్క్ తో ప్రేక్షకుల ముందుకు తేజ తో కలిసి వచ్చేందుకు సిద్దం అయ్యింది. కరోనా సెకండ్ వేవ్ వల్ల ఈ వింక్ బ్యూటీ తెలుగు రెండవ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అమ్మడికి మరో బిగ్ ఛాన్స్ కోలీవుడ్ నుండి దక్కినట్లుగా సమాచారం అందుతోంది.కోలీవుడ్ స్టార్ హీరో చియార్ విక్రమ్ తనయుడు ధృవ్ హీరోగా ఇప్పటికే అర్జున్ రెడ్డి తమిళ వర్షన్ ఆధిత్య వర్మతో ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు. ఆధిత్య వర్మ లో ధృవ్ నటన మరియు బాడీ లాంగ్వేజ్ యూత్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యింది. దాంతో కోలీవుడ్ లో ధృవ్ కు మంచి ఫాలోయింగ్ క్రియేట్ అయ్యింది. ఆయన తదుపరి సినిమా కోసం విక్రమ్ అభిమానులతో పాటు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే తండ్రితో కలిసి ఒక సినిమాలో నటిస్తున్న ధృవ్ త్వరలో మరో రెండు సినిమాల్లో కూడా నటించబోతున్నట్లుగా తెలుస్తోంది.అందులో ఒక సినిమాకు మురుగదాస్ శిష్యుడు రవికాంత్ దర్శకత్వం వహించబోతున్నాడు. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రూపొందబోతున్న ఆ సినిమాలో ధృవ్ మాస్ ఆడియన్స్ కు మరింతగా చేరువ అయ్యేలా ఉంటుందని అంటున్నారు. ఆ సినిమాలో ధృవ్ కు జోడీగా వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ ను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరికి జోడీ సరిగ్గా సెట్ అవుతుందని ఫోటో షూట్ తర్వాత నిర్ధారణకు వచ్చారు. టెస్ట్ షూట్ కూడా నిర్వహించి త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. మరి వింక్ బ్యూటీకి స్టార్ కిడ్ తో అయినా లక్ కలిసి వచ్చి కమర్షియల్ సక్సెస్ దక్కుతుందేమో చూడాలి.

# గోపిచంద్ సినిమాకు ఓటీటి కష్టాలు




పెద్ద హీరోల సినిమాలకు సాధారణంగా ఓటీటి కష్టాలనేవి ఉండవు. కాస్త రేట్లు దగ్గర బేరసారాలు ఉంటాయంతే. కాని కొన్ని సినిమాలు ఎంత మంచి స్టార్ కాస్టింగ్ ఉన్నా ముందుకు వెళ్లవు. రకరకాల కారణాలు వెనక్కి లాగేస్తూంటాయి. అలాంటి సినిమాల్లో ఒకటి 'ఆరడుగుల బుల్లెట్'. నాలుగేళ్ల క్రితం గోపీచంద్ నయనతార జంటగా సీనియర్ దర్శకుడు బి. గోపాల్ తెరకెక్కించిన ఈ సినిమాఅప్పట్లో విడుదల చేయాలని చాలా ప్రయత్నించినా కూడా కుదర్లేదు. ఈ సినిమా రైట్స్ ని అప్పట్లో నిర్మాత పివిపి 9 కోట్లకు కొనాలని చూసినా కూడా కుదరలేదు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా బుల్లెట్ థియేటర్స్లోకి దిగలేక ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఓటీటి మార్కెట్ పుంజుకోవటంతో ఎంతో కొంత కు రేటు ఫిక్స్ చేసుకుని ఓటీటికు ఇచ్చేద్దామని నిర్మాతలు నిర్ణయంచుకున్నారట. అదీ జరగటం లేదు.గత కొంతకాలంగా ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయాలని నిర్మాత తాండ్ర రమేశ్ ప్రయత్నాలు చేస్తున్నారు. గోపీచంద్ వంటి యాక్షన్ హీరో.. నయనతార లాంటి సూపర్ స్టార్ ఉండటంతో కచ్చితంగా 'ఆరడుగుల బుల్లెట్'కు మంచి రేటు వస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే పరిస్థితులు అంతకు తగ్గట్లు లేవు.ఆ మధ్యన ఓ ప్రముఖ ఓటిటి సంస్థ దీనికి 15 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే నాలుగేళ్ల వడ్డీలు కలిపి ఈ సినిమాకు 18 కోట్లక పైగానే బడ్జెట్ దాటిందని ఆ మొత్తం ఇమ్మని అడిగారట. అయితే గోపిచంద్ కు మార్కెట్ లేకపోవటంతో అంత మొత్తం రావడం కష్టమే అని తేల్చి చెప్పారట. సరే అని ముందుకు వెళ్దామన్నా ఓ ట్విస్ట్ పడిందిట. గతంలో ఓ ప్రముఖ టీవీ ఛానెల్ వాళ్లకు ఈ సినిమాను 8 కోట్లకు శాటిలైట్ డిజిటల్ రైట్స్ అమ్మినట్లు సమాచారం. దాంతో వాళ్ల దగ్గర సెటిల్మెంట్ చేసుకుని డిజిటల్ రైట్స్ తీసుకోవాలి. కానీ బయిట మంచి రేటు పలుకుతున్నప్పుడు ఎందుకు ఒప్పుకుంటారు అనేది ప్రశ్న. ఇలా ఆరుడగుల బుల్లెట్ ఎంత ప్రయత్నం చేసినా ఓటీటి వైపు కూడా కదలటం లేదు.

## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్ట 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక వర్గం పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

**రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.**
**ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.**
**ఆ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది**
**ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు**

**ఆంధ్రప్రదేశ్**
డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
యం. కమలాకర్ రావు, 9393921011
సాంటి నాగరాజు, 9959488555
హనుమంత్‌రావు

**తెలంగాణ**
అరెపల్లి రాజేందర్, స్టేట్ వర్కింగ్ కన్వీనర్, 9440918371
ఉప్పు సత్యనారాయణ, 8688300704
మల్లెల రామనాథం, 9346939481
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs, నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
దూలపల్లి వాణి
గుంజ నరసింహా రావు 7995914086
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై పూలే... జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989